

## 2 ముఖ్తల్ కోర్టు ఏర్పాటుకు ఫైనాన్స్ క్లియరెన్స్ అనుమతులు

సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి


తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ

మంగళవారం 30-10-2024 పేజీలు : 16




వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

### సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు

# విస్తృత ఏర్పాట్లు

### కలెక్టర్లకు దిశానిర్దేశం చేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు



రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్షేత్రస్థాయిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క సూచించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి, సందీప్ కుమార్ సుల్తానియా లతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో సమీక్ష జరిపారు.

సంగారెడ్డి, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

### రహదారులపై వరి పంట ఆరబెట్టడం వల్ల

# లెక్కలేని ప్రమాదాలు



- ఎన్ని హెచ్చరికలు చేసిన పోలీస్ అధికారులు
- పెడచెవిన పెట్టిన రైతులు

కల్హే ర్. ప్రజా జ్యోతి.

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హే ర్ మండల కేంద్రంలో వరి పంట ఎక్కువ గా పండుతుంది. రైతులు హార్వెస్ట్ యంత్రంల ద్వారా వరి పంటను కోత కోయించుకుంటున్నారు.. వరి యంత్రం ద్వారా కూసిన వరి 30% తేమ కలిగి ఉంటుంది.కొనుగోలు కేంద్రాల వారు తూకం వేయడం సంభవం కాదు . కావున తేమ పోవడానికి రైతులకు అనువైన మార్గం కేవలం రహదారులు మాత్రమే రహదారికి ఒకవైపు మొత్తం వరి ఎండ ఆర పెడుతూ ఉంటారు. రాత్రులలో నల్లని టార్పిన లు కప్పి కుప్పగా పోసి వాటిపై

మిగతా 2లో



## ఆయుష్మాన్ భారత్

# పి ఏం జన్ ఆరోగ్య యోజన కార్యక్రమం ప్రారంభం

కార్యక్రమాన్ని ప్రారంభించిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు

# విస్తృత ఏర్పాట్లు

**సంగారెడ్డి ,అక్టోబర్ 29 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్షేత్రస్థాయిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క సూచించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి, సందీప్ కుమార్ సుల్తానియా లతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో సమీక్ష జరిపారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్ష్యాలు, విధివిధానాలు, కార్యాచరణ గురించి వివరిస్తూ, సర్వే విజయవంతానికి చేపట్టాల్సిన చర్యలపై మార్గనిర్దేశం చేశారు. ఎంతో ప్రాధాన్యతతో కూడిన ఈ కార్యక్రమంలో అందరిని భాగస్వాములు చేస్తూ సర్వేను సమగ్రంగా జరిపించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి దోహదపడాలన్న సమున్నత ఆశయంతో ప్రభుత్వం ఈ సర్వేను చేపడుతోందని అన్నారు. సర్వే కోసం ఆయా బ్లాక్ ల వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను గుర్తించాలన్నారు. 2011 జనాభా గణన అనుసారంగా ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేసుకోవాలని, కొత్తగా ఏర్పడిన కాలనీలు ఉంటే బ్లాక్ లను అప్ డేట్ చేసుకోవాలని అన్నారు. 150 కుటుంబాలకు ఒకరు చొప్పున ఎన్యుమరేటర్లకు నియమించాలని, పది మంది ఎన్యుమరేటర్లకు ఒకరు చొప్పున సూపర్వైజర్లను సర్వే ప్రక్రియ పర్యవేక్షణ కోసం గుర్తించాలన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు రెమ్యూనరేషన్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క కుటుంబం సైతం మినహాయించబడకుండా ప్రతి ఎన్యుమరేషన్ బ్లాక్ లో ఇంటింటి సర్వే జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రణాళిక శాఖ ఈ సర్వేకు నోడల్ విభాగంగా వ్యవహరిస్తుందని, క్షేత్రస్థాయిలో ప్రతి మండలానికి ఒక నోడల్ ఆఫీసర్ గా జిల్లా స్థాయి అధికారిని నియమించాలని, అదనపు కలెక్టర్ జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరించాలని, సర్వే విజయవంతానికి కలెక్టర్లు స్వీయ పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారి వివరాలను కూడా సర్వే సందర్భంగా సేకరించాలన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ



ఇప్పించాలని, సర్వే నిర్వహణ కోసం అవసరమైన మెటీరియల్ ను ఎన్యుమరేటర్లకు సమకూర్చాలని అన్నారు. సర్వే కోసం ఎన్యుమరేటర్లు వచ్చే సమయానికే ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ బుక్కులను వారి దగ్గర ఉంచుకునేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. సర్వే కోసం వెళ్లిన సమయంలో ఎన్యుమరేటర్లు హుందాగా వ్యవహరించాలని, సర్వే ప్రధాన ఉద్దేశ్యాన్ని తెలియజేయాలని, ప్రశ్నావళికి అనుగుణంగానే సమాచారం సేకరణ జరపాలన్నారు. సేకరించిన వివరాలు గోప్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమాచారాన్ని ఆన్ లైన్లో నిక్షిప్తం చేసేందుకు సరిపడా ఆపరేటర్లను నియమించి వారికి శిక్షణ ఇప్పించాలన్నారు. ఆన్ లైన్లో వివరాల నమోదులో తప్పిదాలు, లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని, సకాలంలో ఈ ప్రక్రియను పూర్తి చేయించాలని సూచించారు. సర్వేకు సంబంధించిన ప్రగతిని రోజువారీగా పర్యవేక్షించాలని, అన్ని శాఖలను సమన్వయపరుస్తూ ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే విజయవంతానికి కృషి చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , స్థానిక అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, సి పి ఓ బాలసౌరి , ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, ఎం పి డి ఓ లు, తహసీల్దార్ లు మునిసిపల్ కమీషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# పి ఏం జన్ ఆరోగ్య యోజన కార్యక్రమం ప్రారంభం

**సంగారెడ్డి , అక్టోబర్ 29 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

ఆయుష్మాన్ భారత్ పి ఏం జన్ ఆరోగ్య యోజన కార్యక్రమం లో భాగంగా ఆయుర్వేద పితామహుడు ధనవంతరీ జయంతి సందర్భంగా,ఆయుష్మాన్ భారత్ పి ఏం జన్ ఆరోగ్య యోజన కార్యక్రమమును గౌ, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు ప్రారంభించిన , సందర్భంగా వెబ్నార్ ద్వారా సుల్తాన్ పూర్ మెడికల్ డివైస్ పార్క్ , సహజనానంద్ మెడికల్ టెక్నాలజీ ప్రయివేట్ సంస్థ లో ఏర్పాటు చేసిన ఇంటర్నెట్ వేదిక గా వర్చ్యువల్ కార్యక్రమం లో పాల్గొన్న వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ, పరిశ్రమలు శాఖ మాత్యులు శ్రీధర్ బాబు, టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, టి జి ఐ ఐ విష్ణు వర్ధన్ రెడ్డి, సి ఎం ఓ కార్యాలయ అధికారి అజిత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, సహజానంద్ మెడికల్ టెక్నాలజీ ఏం డి,ఎస్ హెచ్ ధీరజ్ లాల్ కోటడియా, పరిశ్రమల శాఖ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## రహదారులపై వరి పంట ఆరబెట్టడం వల్ల

# లెక్కలేని ప్రమాదాలు

మొదటిపేజీ తరువాయి

నల్లని టార్పిన కవర్లు కప్పుతున్నారు.

**కనిపించకపోవడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి**

ద్విచక్ర వాహన చోదకులు ఎన్ను సార్లో ప్రమాదాల బడి కాళ్లు చేతులు తలకు గాయాలు బలమైన గాయాల పాలు అయి మంచం పట్టిన వారు అభాగ్యులు ఎందరో ఉన్నారు. మరికొందరు తమ ప్రాణాలు సైతం పోగొట్టుకున్న సంఘటనలు చాలా ఉన్నాయి నియోజకవర్గంలో కనీసం రెండు మూడు కుటుంబాలయినా వరి కారణంగా మరణించిన వారి సంఖ్య కనిపిస్తుంది. కారణం వరి పంటను ఆరబెట్టడమే. ప్రభుత్వం ఒక చట్టం తీసుకువచ్చి చర్యలు తీసుకోగలరని. పోలీసు ఉన్నతాధికారులు ఎన్నోసార్లు హెచ్చరించిన. జరిగే ప్రమాదాలపై అవగాహన కలిగించిన ఎద స్వేచ్ఛగా పంటను రోడ్డుకు ఒకవైపు ఎండబెట్టడం పరిపాటిగా జరుగుతున్నది. ఉన్నతాధికారులు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్య తీసుకోగలరని. బాధితి కుటుంబాలు కోరుచున్నారు. మాకు జరిగినటువంటి అన్యాయం ఇతరులకు జరగకూడదు అని విన్నవించుకుంటున్నారు. కావున రైతు సోదరులు వరి పంటను తమ పొలంలో దగ్గర ఆరబెట్టుకోవడం మంచిదని కోరుకుంటున్నారు

# మక్తల్ కోర్టు ఏర్పాటుకు ఫైనాన్స్ క్లియరెన్స్ అనుమతులు

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):**

మక్తల్ కోర్టు ఏర్పాటుకు ఫైనాన్స్ క్లియరెన్స్ అనుమతులు ఇవ్వడంతో మంగళవారం మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులో ప్రత్యేకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మక్తల్ నియోజకవర్గ ప్రాంత ప్రజలకు ఇది ఒక శుభ పరిణామం అని అనుకోవాలి మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న కోర్టు ఏర్పాటుకు ఫైనాన్స్ క్లియరెన్స్ అనుమతులు ఇస్తున్నట్లు మొన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో నిర్ణయం తీసుకున్న సందర్భంగా మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలుసుకొని ధన్యవాదాలు తెలియజేశారు. మక్తల్ అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి గారితో ఎమ్మెల్యే చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో 150 పడకల ఆసుపత్రి, సమీకృత గురుకుల పాఠశాలలు,డిగ్రీ కళాశాల, %ం% మక్తల్ టూ నారాయణపేట రోడ్డు విస్తరణ తదితర అంశాల మీద ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. త్వరలోనే వీటి పనులకు ఫైనాన్స్ క్లియరెన్స్ ఇప్పించాలని ఎమ్మెల్యే కోరడం జరిగింది, మక్తల్ లో కోర్టుకు ఫైనాన్స్ క్లియరెన్స్ ఇచ్చిన లా సెక్రటరీ ఆర్ తిరుపతిని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మక్తల్ ప్రాంత అడ్వకేట్స్ అందరితో కలిసి వెళ్లి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపడం జరిగింది.



## హత్యాయత్నం చేసిన ఉపాధ్యాయుడిని విధులు నుంచి తొలగించాలి

**-అదనపు కలెక్టర్,డిఈవోకు ఫిర్యాదు చేసిన బాధితులు**

**పరిగి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):**
తమ కుటుంబ సభ్యులపై హత్యాయత్నం చేసిన అంతారం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు కావలి బసయ్యను విధుల నుంచి తొలగించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్,డిఈఓ కు కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం గ్రామ పంచాయతీకి చెందిన బాధితులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు రోజుల క్రితం రాత్రి సమయంలో తనపై, కుటుంబ సభ్యులపై పక్కా ప్రణాళికతో కావలి బసయ్య,వారి కుటుంబ సభ్యులు కలిసి మా ఇంట్లో చొరబడి హత్యాయత్నం చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కావలి బసయ్య తో తమకు ప్రాణహాని ఉందని కావున విధుల నుంచి తొలగించి, కఠినంగా శిక్షించాలని కోరారు.

## ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న అవుట్ నర్సింగ్ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి.

**జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి తుల్జారామ్ గౌడ్.**



**మోమిన్ పెట్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి )**
మోమిన్ పే ట్: తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న లక్ష 50 వేల మంది అవుట్ సోర్సింగ్ నర్సింగ్ ఉద్యోగులకు గత ఐదు సంవత్సరాల నుండి జీతాలు రావడంలేదని వారికి వెంటనే ప్రభుత్వం జీతాలు మంజూరు చేయాలని వికారాబాద్ జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి తుల్జారాం గౌడ్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల నుంచి వస్తున్న బిల్లుల సొమ్ము విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఉద్యోగులు పెట్టుకున్న సిలిండర్ లీవ్ వైద్య ఖర్చులు జిపిఎఫ్ రుణాలు పొదుపు నిధులు తదితర బిల్లులు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్నాయన్నారు. అంతేకాదు వాళ్ళు పొదుపు చేసుకున్న డబ్బులను కూడ వారి అత్యవసరాలకు అందడం లేదన్నారు. పిల్లలకు చదువులకు వైద్య ఖర్చులకు ఉపయోగపడవలసిన పొదుపు బిల్లులు కూడా విడుదల కావడం లేదు అని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్ బిల్లులు మంజూరు చేస్తూ ఉద్యోగులకు కాంట్రాక్టర్లకు ప్రధానంగా ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐదు డి ఏ లు సి ఆర్ సి లు ప్రకటించాలని. ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# పోలీసులకు చిక్కిన బైక ల దొంగ..





**పరిగి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):**
వివిధ ప్రాంతాల్లో పార్క్ చేసి ఉంచిన బైక్‌లు చోరీ చేస్తున్న నిందితుడిని అరెస్ట్ చేసినట్లు పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు. మంగళవారం పరిగి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ పరిగి పట్టణము కొడంగల్ ఎక్స్ రోడ్ లో మంగళవారం పోలీసులు వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఒక ఫ్యాషన్ బైక్ పై అనుమానాస్పదంగా వున్న ఓ వ్యక్తిని పోలీస్ సిబ్బంది ఆపి ఫ్యాషన్ బైకు కు సంబంధించి డాక్యుమెంట్స్ అడగక నిందితుడు భయపడి డాక్యుమెంట్స్ చూపించకుండా పారిపోవడానికి ప్రయత్నం చేయగా పోలీస్ సిబ్బంది అతన్ని అదుపులో కి తీసుకున్నారని అన్నారు. అనంతరం విచారించగా అతడు నట్టలి హనుమంతు నివాసము ఎరుపు మల్ల గ్రామము బొంరాస్ పేట మండలము అని తెలిపాడని ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు. నిందితుడు 2022 సంవత్సరం నుండి పరిగి తాండూరు ఏరియాలలో టు వీలర్ బైక్స్, ఆటోలు దొంగతనం చేసిన కేసులలో ఇదివరకే జైలు శిక్ష అనుభవించి వచ్చాడని, అతను పరిగి ప్రాంతంలో మూడు బైకులు, ఒక స్కూటీ దొంగలించినట్లు నేరం అంగీకరించాడని ఎస్ఐ తెలిపారు. బాధితుల నుండి ఇదివరకే ఫిర్యాదులు స్వీకరించి కేసులు నమోదు చేసినందున కేసుల దర్యాప్తులో భాగంగా నిందితుడి విచారించి నేర పరిశోధనలో భాగంగా అతని దగ్గర నుండి మూడు బైకులు, ఒక స్కూటీ స్వాధీనం చేసుకొని రిమాండ్ గురించి కోర్టుకు పంపించడం జరుగుతుందని పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

# 317 జీవో మంత్రుల సబ్ కమిటీ నివేదికను బహిర్గతం చేయాలి

**317 తో స్థానికత కోల్పోయిన ఉద్యోగ, ఉపాధ్యాయ బాధితులకు న్యాయం చేయాలి...**
**గడువు ముగుస్తున్న పీ ఆర్ సీ కమిటీ రిపోర్ట్ పైన ప్రకటన చేయాలిలి...**
**పెండింగ్‌లో ఉన్న డీఏలన్నింటినీ చెల్లించాలి- టీఎస్ యూటీఎఫ్ డిమాండ్**

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 29 :**
గత ప్రభుత్వం తీసుకొచ్చిన అసంబద్ధ 317 జీవోతో నష్టపోయిన ఉద్యోగ,ఉపాధ్యాయులకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రులతో వేసిన సబ్ కమిటీ నివేదికను వెంటనే బహిర్గతం చేయాలని
టీ.ఎస్.యు.టీ.ఎఫ్ చౌడాపూర్ మండల అధ్యక్షులు బి.శేఖర్,ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ...ఈ జీవో వలన ప్రధానంగా స్థానికత కోల్పోయి కుటుంబాలకు దూరంగా ఉంటూ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు ఇటీవల 317 సబ్ కమిటీ నివేదికను సీఎం రేవంత్ రెడ్డికి అందజేసిన సందర్భంగా ఆ రిపోర్ట్ లో ఏముందో ఆయా ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలకు అందజేసి,వారి సలహాలు సూచనల ఆధారంగా ప్రధానంగా స్థానికత కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలని కోరారు..అలాగే ప్రస్తుతం నిత్యావసరాల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో..ఉద్యోగులకు ప్రతీ ఆరు నెలలకు ఒకసారి చెల్లించాల్సిన పెండింగ్ లో ఉన్న డీఏ లన్నింటినీ తక్షణమే చెల్లించడానికి ప్రభుత్వం హామీ ఇవ్వాలని అన్నారు.. మరో పక్క పే రివిజన్ కమిటీ (పీ ఆర్ సి) కమిటీ గడువు ముగుస్తున్నందున ఆ రిపోర్ట్ ను కూడా తెప్పించుకొని తొందరలో ఉద్యోగులకు సమంజసమైన ఫిట్మెంట్ ఇవ్వాలని కోరారు..

# అంగన్వాడి టీచర్లకు మరో బాధ్యత

**- నిరక్షరసులకు చదువు నేర్పాలి !**
**- చదువు చారడు బలపాలు దోషుడు అన్నట్లు**
**- ఎన్నికలు వస్తే బిఎల్వోలుగా కుటుంబ సర్వేలు సైతం వారికే**

**తాండూర్ అక్టోబర్ 29 ప్రజా జ్యోతి :-**
పొమ్మనలేక పొగ పెట్టినట్లు నానుడి సామెతలను మహిళా శిశు సంక్షేమ శాఖ నిజం చేస్తున్నట్లు కనిపిస్తుంది. ఓవైపు బాలింతలు, గర్భిణీ స్త్రీలు కిషోర బాలికలు ఇలా అన్ని బాధ్యతలు అంగన్వాడీ టీచర్లపై పెట్టిన మహిళా శిశు సంక్షేమ శాఖ మరో బాధ్యతను కూడ అప్ప చెప్పినట్లు తెలుస్తుంది. చాలీచాలని వేతనంతో నెట్టుకొస్తున్న అంగన్వాడి టీచర్లకు రోజుకో బాధ్యతలను అప్పగిస్తూ ఇబ్బందులకు గురిచేస్తుందని వాపోతున్నారు. అంగన్వాడి కేంద్రాల పరిధిలోని అన్ని బాధ్యతలు నిర్వహిస్తూనే నిరక్షరసులకు చదువు నేర్పే బాధ్యతను కూడ అప్పగించబోతున్నట్లు తెలిసింది. అంతేకాకుండా సమగ్ర కుటుంబ సర్వేతో పాటు ఉన్నత స్థాయి అధికారులు వచ్చేసే పనులను సైతం అంగన్వాడీ టీచర్లపై రుద్దుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.



# సమగ్ర కుటుంబ సర్వే సమర్థంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం





– ఉప ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ సిక్తా పట్నాయక్

వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వికారాబాద్ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. మంగళవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంత కుమారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై తగు సూచనలను, మార్గదర్శకాలను నిర్దేశించారు. అదేవిధంగా వానాకాలం వరి ధాన్యం సేకరణకు సంబంధించిన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, అనసూయ సీతక్క లు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని తమ అభిప్రాయాలను, సూచనలను చేశారు. ఈ సందర్భంగా నారాయణపేట కలెక్టరేట్ నుండి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా చేపట్టాల్సిన విధి విధానాలపై పూర్తి అవగాహన కలిగి ఉండేలా మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో సర్వే చేపట్టేందుకు వీలుగా 2045 మంది ఏనుమరేటర్లు, 205 మంది సూపర్వైజర్లు అవసరం ఉండగా అదనంగా పది శాతం సిబ్బందిని సమకూర్చుకునేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో విధులు నిర్వహించిన ఆపరేటర్ల సేవలను తీసుకుంటామని ఆమె వివరించారు. కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, సిపిఓ అశోక్ లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు

మోమిన్ పెట్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి )

చక్రంపల్లి అమృత్ కుర్ది గ్రామాలలో కార్యక్రమంనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం గారు జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి గారు వికారాబాద్ అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు గారు, బీజేపీ రాష్ట్ర నాయకులు. %ఖ్రా% రాజు గారు %శీఎ౨% మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మహిపాల్,మోమిన్ పేట్ మండల అధ్యక్షులు ఎల్ లక్ష్మారెడ్డి గారు, మాజి మండల అధ్యక్షులు భుజంగారెడ్డి గారు మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి గారు మండల ఉపాధ్యక్షులు మల్లేశం గారు,సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి గారు బూత్ అధ్యక్షులు సంగారెడ్డి, మల్లేశం గారు భారతీయ జనత పార్టీ సభ్యత్వం ఆయా గ్రామాలలో చేయించడం జరిగింది మరియు ఇతర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## ధూమపానం హానికరం విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమం

**- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్**

**పొగాకు వాడకం ఆరోగ్యానికి హానికరం**

**-జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సూపర్వైజర్ విష్ణు వర్ధన్ రెడ్డి**



నారాయణఖేడ్ అక్టోబర్ 29(ప్రజాజ్యోతి)

పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని పొగాకు వాడకంపై అవగాహన ప్రతి ఒక్కరికీ కలిగి ఉండాలని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సూపర్వైజర్ విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా యువకులు, పొగాకు సేవించే వారికి అరికట్టేందుకు విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులైన బీడీ, చుట్ట, సిగరెట్, జరదా, తంబాకు, పాన్ మసాలా లాంటి వాటిని వాడకం వల్ల మనుషుల్లో హైపర్ టెన్షన్, నోటి క్యాన్సర్, శ్వాసకోశ గుండెకు సంబంధిత వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు. బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం సెక్షన్ 4 ప్రకారం నేరమని రూ. 200 జరిమానా విధిస్తారన్నారు. పొగాకు ఉత్పత్తుల పోస్టర్లను అడ్వర్టైజ్ లను వేయడం సెక్షన్ 5 ప్రకారం నేరమని తెలిపారు. ఈ చర్యకు రెండు సంవత్సరాల పాటు జైలు శిక్ష విధిస్తారన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్ పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పొగాకు వాడకానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని అప్పుడే వారి ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ మన్మధ కిషోర్ఉపాధ్యాయలు రాజశేఖర్, చంద్రశేఖర ఆచార్య, జైపాల్ రెడ్డి, గుర్నాథ్, వెంకట్రావు, రవీందర్ నాయక్ విద్యార్థి విద్యార్థిని తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద శంకరంపేట లో పోలీస్ కానిస్టేబుల్ ఇంట్లో చోరీ...

### 8 తులాల బంగారం 30 తులాల వెండి మాయం....

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ

పెద్ద శంకరంపేట కేంద్రంలో దోపిడి దొంగలు వీరంగం సృష్టించి ఎనిమిదిన్నర తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి 15 వేల నగదు అపహరించారు. అల్లా దుర్గం సిఐ రేణుక రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. . పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన దంతెల సీమన్ సోమవారం ఉదయం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్ళాడు. మరుసటి రోజు ఉదయం 10 గంటలకు ఇంటికి వచ్చి చూడగా బీరువా పగలగొట్టి అందులో ఉన్న మూడు తులాల నాను, మూడు తులాల పుస్తెలతాడు, ఒక తులం బుట్ట కమ్మలు, అర తులం బంగారు ఉంగరాలు రెండు, అర తులం బంగారు కమ్మలు కలిపి మొత్తం ఎనిమిదిన్నర తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి ఆవరణాలు మరియు 15 వేల రూపాయలు దొంగలు అపహరించారని, బాధితుడు సీమన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ రేణుక రెడ్డి వెల్లడించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సిఐ రేణుక రెడ్డి దొంగలను త్వరలో పట్టుకుంటామని తెలిపారు....

## సంజీవిని హాస్పిటల్ ఉచిత హెల్త్ క్యాంపు







రామాయంపేట ప్రజా జ్యోతి 29 అక్టోబర్

మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రాల గ్రామంలో సంజీవిని హాస్పిటల్ ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది గ్రామ ఉపసర్పంచ్ స్రవంతి రాజేందర్ ఆధ్వర్యంలో ఈరోజు కాట్రియాల గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్. నాగరాజు. గ్రామ సర్పంచ్. మైలారం శ్యామ్. డాక్టర్ చంద్రం .బిల్లం శ్యామ్ రెడ్డి. చాకలి శ్యాములు. కమ్మరి రమేష్. మహేందర్ రెడ్డి

## దుర్గమ్మను దర్శించుకున్న అదనపు పాలనాధికారి



పాపన్నపేట,అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.మంగళవారం మెదక్ జిల్లా అదనపు పాలనాధికారి మెంచు నగేష్ దుర్గమ్మ ను దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు శంకర్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈసందర్భంగా ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,ప్రతాప్ రెడ్డి,యాదగిరి తదితరులు ఉన్నారు.

# అందోలు ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ

- టేక్మాల్ మండలంలో కొత్తగా 4పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు
-నియోజకవర్గంలో 317కు చేరిన పోలింగ్ బూతులు సంఖ్య
-వచ్చే నెల 9,10 తేదీల్లో ఓటరు నమోదుకు పోలింగ్ బూతుల్లో ప్రత్యేక ప్రచారం
-ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ సంద్రభంగా అందోల్ ఆర్డీవో పాండు

**అందోలు, అక్టోబరు29 (ప్రజాజ్యోతి):**
నియోజకవర్గం ఓటరు నమోదు అధికారి మరియు ఆందోల్ – జోగిపేట రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్. పాండు ముసాయిదా ఓటరు జాబితాను మంగళవారం ప్రచురించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటరు నమోదుకు సంబంధించి స్పెషల్ సమ్మరి రివిజన్-2025 లో భాగంగా అందోల్ నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో బూత్ లెవల్ అధికారులు ముసాయిదా ఓటరు జాబితాను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. ఓటర్లకు సంబధించి ఏమైనా సవరణలు ఉంటే వచ్చే నెల 28 వతేది వరకు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఇటీవల రేషనైలైజేషన్ లో భాగంగా నియోజకవర్గంలోని టేక్మాల్ మండలంలో కొత్తగా నాలుగు పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీంతో పోలింగ్ బూత్ ల సంఖ్య 313 నుండి 317కు పెరిగిందని ఆర్డీవో పేర్కొన్నారు. ముసాయిదా జాబితా ప్రకారం నియోజకవర్గంలోని 317 పోలింగ్ స్టేషన్లలో మొత్తం 2,52,422 మంది ఓటర్లుగా నమోదవ్వగా, వీరిలో 1,23,342 మంది పురుషులు(48.86 %) 1,29,077 మంది మహిళలు మ(51.14%), ముగ్గురు ఇతరులు ఉన్నట్లు తెలిపారు. ఐదుగురు ఎన్నారై ఓటర్లు, 52 మంది సర్వీసు ఓటర్లుగా నమోదు చేసుకున్నట్లు పేర్కొన్నారు. 2025 జనవరి 1 నాటికి 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. వచ్చే నెల 9,10 తేదీలలో కొత్త ఓటర్ల నమోదు కొరకు ప్రతి పోలింగ్ బూత్ లో ప్రత్యేక ప్రచారకార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఓటరు జాబితాకు సంబంధించి నవంబర్ 6వ తేదితో ఓటరు నమోదు అప్లికేషన్స్ కార్యక్రమం ముగుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈలోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.

# రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ హైదరాబాద్ సంఘ సభ్యులకు ఎడ్యుకేషన్ అవగాహన సదస్సు




**జహీరాబాద్, అక్టోబర్ 29( ప్రజా జ్యోతి న్యూస్)**
మంగళవారం మండల కేంద్రంలో పిఎసిఎస్ ఝరాసంఘం సంఘం నందు తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ హైదరాబాద్ వారు సంఘ సభ్యులకు ఎడ్యుకేషన్ అవగాహన సదస్సు సమావేశ ములో తుమ్మ ప్రసాద్ జాయింట్ రిజిస్టర్ మాట్లాడుతూ... సంఘ సభ్యులకు సంఘ సేవలను స్వల్పకాలిక రుణాలు దీర్ఘకాలిక రుణాలు బర్రెలు ఆవులు డైరీ కోళ్ల ఫామ్ మేకలు గొర్రెలు ఎరువులు విత్తనాలు రైతులు పండించిన ధాన్యాలు ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేయడం తదితర సేవాలను సంఘం నుండి పొంది సంఘం అభివృద్ధికి మరియు సభ్యులకు సేవలు అందించుటకు పరస్పర అందించా లని కోరారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి కిరణ్ కుమారి మరియు అసిస్టెంట్ రిజిస్టర్ పూమ్ సింగ్ అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాస్ సంఘ అధ్యక్షులు ఎండి గౌసుద్దీన్ సంఘ సెక్రెటరీ నిసారమ్మద్ సంఘ డైరెక్టర్లు మారుతీ రావు పటేల్ బిచ్చగొండ సంగన్న కృష్ణ మరియు జహీరాబాద్ సర్కిల్ ఆడిటర్స్ నిర్మల శివలింగ వరప్రసాద్ ఆస్మా నవీన్ కుమార్ పుష్పలత జహీరాబాద్ డివిజన్ సెక్రెటరీ మహబూబ్ జానీ విజయ్ కుమార్ శ్రీశైలం రాములు బసవరాజ్ కిషన్ రెడ్డి ప్రశాంత్ సిరాజ్ మరియు సంఘ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి...








**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ**
పెద్ద శంకరంపేట్ మండల పరిధిలోని చిలపల్లి గ్రామం లో ఈరోజు ఐకెపి కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గౌరవ నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం, అని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం విషయం లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. రైతు పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గతం లో క్వింటాలుకు ఐదు నుంచి ఆరు కిలోల తరుగు తీసేవారు కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి క్వింటాలుకు కేవలం సంచితో సహా ఒక కిలో తరుగు మాత్రమే తీయాలని ప్రభుత్వం ఆదేశించడం జరిగిందన్నారు.రైతులకు అన్ని విధాలుగా మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు అధికారులు,మరియు మధుసూధన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడునారాగౌడ్, సంగమేశ్వర సెట్, పెరుమాళ్ గౌడ్, లక్షమయ్య,సత్య నారాయణ, విఠల్, నర్సింలు దేవేందర్ రవీందర్ కుంట రాములు.అంజి రెడ్డి.దమ్మ్మ సాయిలు, శ్రీశైలం అనంతరావు,మాజీ సర్పంచ్ లు, దేవేందర్,రాజు నాయక్ మాజీ ఎంపీటీసీ,దండు మల్లేష్,సాయిలు,జనార్ధన్,రోమాల సాయిలు,మహేష్ గౌడ్ తదితర మండల గ్రామ,నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# మురుగునీరు,దుర్వాసనతో కాలనీవాసన అవస్థలు

## పట్టించుకోని అధికారులు.



**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 29**
రెస్టారెంట్ నుండి వస్తున్న మురుగునీరు,దుర్వాసనతో అవస్థలు పడుతున్న కాలనీవాసులు,శివ్వంపేట మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కన గల పవన్ రెస్టారెంట్ నుండి వస్తున్న మురుగునీరు,వెనుక కాలనీ కాలనీవాసులు నడిచే రహదారిపైకి వదులుతున్నారు.మరియు ఇంకుడు గుంతకు పైన మూత బిగించకుండా దానిలోనికి మురుగునీటిని వదులుతున్నారు.దీనివలన కాలనీ మొత్తం దుర్వాసనతొ దోమలు విపరీతంగా ప్రబలి కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారు.ఇంకుడు గుంతకు పైన మూత లేకపోవడం వల్ల చిన్న పిల్లలు దాంట్లో పడే ప్రమాదం ఉంచి ఉంది అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు,రోడ్డు పైకి వస్తున్న మురుగునీటిని తాగేందుకు పందులు అక్కడికి వచ్చి నానా రచ్చ చేస్తున్నాయి.ఈ విషయం గురించి పంచాయతీ కార్యదర్శి పలుమార్లు చెప్పిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు వారు అన్నారు,మా కాలనీవాసుల బాధ అర్థం చేసుకొని ఇప్పటికైనా పై అధికారులు తగు చర్యలు తీసుకుని ఈ సమస్యను పరిష్కరించగలరని కాలనీ వాసులు కోరుతున్నాను,పై విషయం గురించి కార్యదర్శి వివరణ కోరగా,,,, త్వరలోనే చర్యలు తీసుకుంటామని సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు,



# శ్రీధర్ గుప్తా రైస్ మిల్ వేలం పాట వాయిదా

## తహసిల్దార్ గపార్ మియా

**కొల్చారం (ప్రజాజ్యోతి )**
మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న పైడి శ్రీధర్ గుప్తా రైస్ మిల్, వ్యవసాయతర భూములను మంగళవారం నాడు బహిరంగ వేలంపాట నిర్వహించగా ఇట్టి వేలంపాటకు బిడ్డార్స్ రాకపోవడంతో వేలంపాట వాయిదా వేసినట్లు తహసిల్దార్ గఫర్ మియా తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పైడి శ్రీధర్ గుప్త కి సంబంధించిన రైస్ మిల్ వ్యవసాయ తర భూములను బహిరంగ వేలం నిర్వహించబడుతున్నట్లు వారం రోజుల నుండి పత్రిక ప్రకటన చేసి మంగళవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద బహిరంగ వేలంపాట నిర్వహించగా నలుగురు బిడ్డార్స్ వేలం పాటలో పాల్గొన్నప్పటికీ రైస్ మిల్ కు సంబంధించిన అనుమతులు సరిగా లేకపోవడంతో పాటు అందులో ఉన్నటువంటి మిషనరీ శ్రీధర్ గుప్తా పేరుపై లేకపోవడంతో వేలంపాటలో పాల్గొన్న బిడ్డార్స్ వెనుతిరిగి వెళ్లిపోయినట్లు తహసిల్దార్ గఫర్ మియా తెలిపారు మళ్లీ ఎప్పుడు వేలంపాట నిర్వహించేది జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నిర్వహించబడుతుందని ఆయన వెల్లడించారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

## -ఉదారత చాటుకున్న బిజెపి పట్టణ అద్యక్షులు శివశంకర్



అందోలు, అక్టోబరు29 (ప్రజాజ్యోతి): అనారోగ్యంతో మరణించిన డాకురి లక్ష్మి ముదిరాజ్ అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేసి బిజెపి పట్టణ అద్యక్షులు గోపనపల్లి శివశంకర్ తన ఉదారతను చాటుకున్నారు. అందోల్ - జోగిపేట మున్సిపల్ పరిధిలో 12 వ వార్డు నివాసి డాకురి లక్ష్మి ముదిరాజ్ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాదపడుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు. విష యం తెలుసుకున్న బారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గోపనపల్లి శివశంకర్ ముదిరాజ్ లక్ష్మి కుటుంబ సభ్యులను ఓదార్చి, అంతక్రియలకు రూ 5,000 ఆర్థిక సాయం అందజేసారు. ఈ సందర్భంగా లక్ష్మి భౌతిక ఖాయం వద్ద పూలతో నివాలులర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాపయ్య అఖిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పోతే అడివి అమ్మ పోతే అడవి కొనబోతే కొరవి

## - మండలంలో రైతుల గోష,,

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన అలాట్మెంట్ లేక ఇబ్బందులు

రామాయంపేట ప్రజా జ్యోతి 29 అక్టోబర్

రైతుల పంటలు కోతలు కోసి రహదారులపై దాన్యమును ఎండబోసి ్నందామంటే ప్రభుత్వం తరఫున ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలు ఇప్పటివరకు ఒక గింజ కూడా కొనని పరిస్థితి ఏర్పడ్డదని రైతులు వాపోతున్నారు అవసరాలకు ప్రైవేటు రైస్ మిల్లలకు అమ్ముకోవడానికి ప్రభుత్వ అనుమతులు ఇప్పటివరకు అందకపోవడంతో ఎంతో ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు చెప్తున్నారు అమ్మ పోతే అడవి కొనకపోతే కొరవిలాగా తయారైందని మద్దతు ధర పెంచిన తక్కువ ధరకు ట్కవేటు వ్యక్తులకు అమ్ముకోవడానికి రైతులు సిద్ధమవుతున్నారు కానీ ప్రభుత్వ పాలసీ ప్రకారం ప్రైవేట్ మిల్లర్ కూడా అనుమతులు లేవని కొనే పరిస్థితి లేదని వ్యాపారులు తెలుపుతున్నారు ఒకవేళ కొనాలంటే ప్రతి ఒక్క మిల్లరు లక్షల రూపాయలు డిపాజిట్ చేయవలసి ఉండడంతో మావచ్చిన గొడవ అని వ్యాపారులు అంటున్నారు రైతుల ధాన్యం కనీసంర్వర్షం నుండి కాపాడుకుని రక్షణ లేకపోవడంతో రైతులు ఇంకా భయపడి పోతున్నారు ఇద్ద్నల వర్షాల కాలం ఉండడంతో రైతుల బాధ వర్ణనాతీతం ప్రభుత్వం వెంటనే ఏదో రకంగా రైతుల ధాన్యాన్ని కొనాలని కొనుగోలు చేయాలని రైతుల కోరుతున్నారు

# మిషన్ భగీరథ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

## కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలి : ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి




నారాయణఖేడ్ నియోజకవర్గంలో మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఏఐటిసి జిల్లా నాయకులు చిరంజీవి ఓ ప్రకటన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలి కార్మికులకు చాలీచాలని వేతనాలతో కనీస జీవోలు కూడా అమలు చేసే పరిస్థితిలో కాంట్రాక్టర్లు అధికారులు లేరు ముఖ్యంగా వారికి ఇవ్వాలని ఈఎస్ఐపిఎస్ సౌకర్యాలు కల్పించాలని పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు జీవో నెంబర్ ఉన్నా కనీసం దానిపట్ల అధికారుల వెంటనే నిర్లక్ష్యంగా ఉన్న జీవలను వెంటనే వాళ్ళ అన్న అధికారులు వారికి సంబంధించిన పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఒక్కొక్కరి కార్మికుడు దగ్గర రెండు నుంచి మూడు నెలల వేతనాలు పెండింగ్ ఉందా అన్నారు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు

# విద్యా వైద్యం ప్రతి పేదవాడికి అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం







**పార్టీలతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం**

**రేగోడు మండలానికి పార్టీలకతీతంగా 75% రుణమాఫీఅయ్యింది.**

**కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత లిఫ్ట్ ఇరిగేషన్ కు పూర్వవైభవం తెచ్చా**

**4000 ఎకరాలకు వ్యవసాయదారులకు మెట్ట ప్రాంతాలకు నీరు అందించాలి .**

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

మెదక్ (ప్రజాజ్యోతి )

అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ పేరు మీద ఇల్లు ఇవ్వాలని ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయం చేయొద్దని పేదవాడికి ఇల్లు ఇవ్వడం అనేది కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని పార్టీల కతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు.సోమవారం నాడు మెదక్ జిల్లా రేగోడ్ మండలం టి లిగంపల్లి లో బోరంచ ఎత్తిపోతల పథకం పిల్డ్ గ్రావిటీ మెయిన్స్ భారీసభ లో పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఎంపీ సురేష్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి తో మంత్రి దామోదర్ రాజనర్సింహ రేగోడ్ మండలం టి లిగంపల్లి లో బోరంచ ఎత్తిపోతల పథకం పిల్డ్ గ్రావిటీ మెయిన్స్ భారీసభ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బొరంచ ఎత్తిపోతల లిఫ్ట్ ఇరిగేషన్ కు పూర్వవైభవం వచ్చిందన్నారు.4000 ఎకరాలకు వ్యవసాయదారులకు మెట్ట ప్రాంతాలకు నీరు అందించాలని ఉద్దేశ్యంతో ఆనాడు 21 కోట్ల రూపాయలతో బొరంచ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసే శంకుస్థాపన చేశాం అని వివరించారు. మంజీరా నది అంటే ఇంటర్ స్టేట్ నది మన వాటా మనకు ఉంటది ఇతర రాష్ట్రాల వాటా వాళ్లకు ఉంటుందన్నారు.మంజీరా మహారాష్ట్ర, కర్ణాటక సంబంధించిందని

ఆ వాటాను మన ప్రాంతానికి మంజూరు చేయించి.. సంపూర్ణంగా వాడుకోవాలని ఆయకట్టు పెంచి లింగంపల్లి,మార్పల్లి , చౌదర్ పల్లి, రేగోడు, కొత్వాల్ పల్లి, వరకు నీళ్లు అందించాలన్నారు.ఏడు కోట్ల రూపాయలతో పైప్లైన్ ద్వారా నిల్లి అందించాలి అనే ఉద్దేశ్యంతో ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు.6 కోట్ల రూపాయలతో మర్పల్లి బ్రిడ్జ మంజూరు అవుతుందని,విద్యా వైద్యం ప్రతి పేదవాడి అందించాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం. అని వివరించారు.11 కోట్ల రూపాయలతో వట్టిపల్లి మార్కెట్ ను తీర్చి దిధ్యామని చెప్పారు12 కోట్ల రూపాయలతో 30 పడకల ట్రామా సెంటర్ ను ఏర్పాటు చేయబోతున్నాం.. అని పేర్కొన్నారు.వట్ పల్లి అనేది ఆరు గ్రామాలకు గుండెకాయ అక్కడ హాస్పిటల్ అవసరం.. అని చెప్పారు.రహదారులు విస్తరిస్తున్నాయి ప్రమాదాలు జరుగుతున్నాయి 20 నిమిషాల్లో గాయపడ్డ వ్యక్తిని ఆసుపత్రికి చేరాలనేది ఈ ప్రభుత్వం యొక్క ఉద్దేశం. అన్నారు.జహీరాబాద్, సంగారెడ్డి మధ్యలో కంకలో, నిజాంపేట్ లో, జోగిపేట్ ట్రామ లో సెంటర్ను ఏర్పాటు చేశాం అని చెప్పారు.రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు ఈ ప్రాంతానికి 50,000 ఎకరాలకు నీరు అందియ్యాలన్నారు. .విమర్శలు నేను చాలా తక్కువ చేస్తా నేను నాకు తోచింది నేను చేయాలనుకున్నడి చేస్తా అని చెప్పారు.నేను 1990లో ఎమ్మెల్యే అయినప్పుడు వట్పల్లి లో ఒక్కరు కనబడలేక పోతుండే ఇప్పుడు వట్పల్లి మార్కెట్ వట్పల్లి ప్రాంతం ఈ ప్రాంతానికి గుండెకాయ లాంటిది అని అన్నారు.సింగూర్ బ్యాక్ వాటర్ టూరిజం పెంచాలి..పుల్కల్ బిపొల్లూరులో బ్రిడ్జి ఏర్పాటు చేసి కనెక్టివిటీ పెంచుతాం..75% రుణమాఫీ అయింది ఇంకా కావాల్సి ఉంటుంది..రేగోడు మండలనికి పార్టీలకతీతంగా 75% రుణమాఫీఅయ్యింది.అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ పేరు మీదఇల్లు ఇవ్వాలని పేర్కొన్నారు..ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయంచేయొద్దని సూచించారు. పేదవాడికి ఇల్లు ఇవ్వడం అనేటువంటిది కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అన్నారు..పార్టీలతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అన్నారు....ఒక విద్యాసంస్థను టెక్నికల్ కళాశాలను అందించాలని.. అని అన్నారు.కుల గణన ద్వారా ఆ కులానికి చెందిన సంఖ్య ఎంత ఉంది అనేది తెలుస్తుంది దాని ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వారి స్థితిగతులు తెలుస్తాయి.ఈ డేటా ఆధారంగానే విద్య, ఉద్యోగ ,సంక్షేమం, అభివృద్ధి ఇందిరమ్మ ఇళ్లు తదితర కార్యక్రమాలు జనాభా తమాషా ప్రకారం అందించవచ్చు అని కులగణను ముఖ్యమంత్రి ప్రకటన చేశాడు.. అని అన్నారు.దళితులలో కూడా అసమానత ఉండకూడని సుప్రీంకోర్టు తీర్పించింది..సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా ముఖ్యమంత్రి స్టేట్మెంట్ ఇచ్చారు..జాబ్ క్యాలెండర్ను ఏర్పాటు చేసి పదివేల ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా నింపారు. అని చెప్పారు.జాబ్ క్యాలెండర్ కు ప్రభుత్వం కట్టుబడి ఉంది సంక్షేమానికి అభివృద్ధికి కట్టుబడి ఉంది..ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వర్గాలు భేదాలు లేకుండా కలిసికట్టుగా పదవిలో ఉండాలని ఆకాంక్ష నాకుంది.. అని అన్నారు.బి అర్ ఎస్ పార్టీ తొమ్మిదిన్నర సంవత్సరాలు ఏకపక్షంగా నియతృత్వంగా పరిపాలించింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షానీకి కూడా స్వేచ్ఛ ఇచ్చాం అన్నారు..రాబోయే నాలుగు మాసాల్లో బోరాంచ లిఫ్ట్ ఇరిగేషన్ అనేది కంప్లీట్ చేస్తాం అన్నారు..ఎంపిసురేష్ షెట్కర్ మాట్లాడుతూ10 సంవత్సరాల నుండి బి అర్ ఎస్ ఈ ప్రాంతానికి ఒక చుక్క నీరు ఇచ్చింది లేదు అన్నారు.బై ఎలక్షన్ సమయంలోహరీష్ రావు వచ్చి మాటలు చెప్పి ఓట్లు దండుకున్నారు అన్నారు..ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అన్నారు.రేగోడు మండలం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అనిఓడినప్పుడు కూడా ఈ మండలం మంచి మెజార్టీ ఇచ్చింది అన్నారు..ఈ సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డిలి మాట్లాడుతూ..బొరంచ ఎత్తి పోతల పథకంహరీష్ రావు ప్రారంభం చేసిందాన్ని మళ్లీ చేస్తున్నారని బి అర్ ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నారని అది వాస్తవం కాదని దివంగత రాజశేఖర్ రెడ్డి.. శంకుస్థాపన చేశారని చెప్పారు.సమయంలేక దాని ప్రారంభించుకోలేకపోయామని. దురదృష్టకరం అన్నారు. పది సంవత్సరాలు ఎకరాలు అధికారంలో ఉన్నారు ఒక ఎకరానికి సాగునీరు అందించలేదు.

కాంగ్రెస్ హయాంలో ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకనికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు ఒక ఎకరాకు సాగు నీరు అందించలేదు అన్నారు.

ఏడున్నర కోట్లతో కొత్త టెక్నాలజీతో గ్రావిటీ మెయిన్స్ తో రెగోడు సస్యశ్యామలం కాబోతుంది అన్నారు..గత బి అర్ ఎస్ ప్రభుత్వంబసవేశ్వర ,సంగమేశ్వర కాలేశ్వరం నుంచి నీళ్లు తీసుకొస్తామని చెప్పి ఒక ఎకరానికి కూడా నీళ్ల అందించలేదు అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం బై ఎలక్షన్ లో వచ్చినప్పుడు హరీష్ రావు వచ్చి అమలు ఖాని హామీలు ఇచ్చారని ఆరోపించారు.నారాయణఖేడ్ కు బంగారు పూత పూస్తామని చెప్పి సిద్దిపేటను అభివృద్ధి చేశారన్నారు. నారాయణఖేడ్ ఒక కన్ను ,సిద్దిపేట ఒక కన్ను చెప్పి హరీష్ రావు నారాయణఖేడ్ నియోజకవర్గం ను నిండా ముంచారన్నారు..

19 టీఎంసీల సింగూరు నీళ్లను మిడు మానేరుకు తరలించి సింగూర్ ను కాలి చేశారన్నారు.మా సింగూరు జలాలు మాకు కావాలని సంగారెడ్డిలో ధర్నా నిరాహార దీక్ష చేశామని గుర్తు చేశారు.నారాయణఖేడ్ నియోజకవర్గానికి బడ్జెట్ లో ఒక్క రూపాయికుడ కేటాయించలేదు అన్నారు

కుడి కన్నును ఆందోల్ మీద పెట్టీ ఎడమ కన్ను నారాయణఖేడ్ నియోజకవర్గం మీద పెట్టి అభివృద్ధి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ కోరారు.

# ఉద్యోగుల డిఏలను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది



సిద్ధిపేట టౌన్ ప్రజాజ్యోతి :రాష్ట్ర ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదిస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. అధికారం కోల్పోయిన తరువాత బిఅరెస్ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. అందుకే 11 నెలల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం పై లేనిపోని నిందలను వేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన డి ఏ లను గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిందని వాటిని పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 10 సంవత్సరాల పాటు కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకు తిన్నారని అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వశక్తి కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఆర్థిక వనరులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి పెట్టారని అన్నారు. మూసి ప్రక్షాళనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని హైదరాబాద్ నగరాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడం సమంజసం కాదని అన్నారు. 11 నెలల నుండి గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎన్నికల ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తారన్న నమ్మకం ప్రజలకు ఉందని అన్నారు. బిఅరెస్ నాయకుల మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల అధ్యక్షులు తప్పేట శంకర్ సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదారి మధు. సిద్దిపేట యువజన అధ్యక్షులు గయాజుద్దీన్ ఎల్ ఎస్ యు ఐ నాయకులు అనిల్ సంతోష్ గౌడ్ చేపూరి సిద్ధిరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు



## జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-మల్టీ పర్పస్ విధానం రద్దుచేసి, పెండింగ్ వేతనాలు చెల్లించాలి**
**-సిఐటియు అందోలు డివిజన్ సెక్రెటరీ విద్యాసాగర్**

అందోలు, అక్టోబరు29 (ప్రజాజ్యోతి): గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించి పెండింగ్ వేతనాలను చెల్లించాలని డి.విద్యాసాగర్ డిమాండ్ చేసారు. ఈ విషయమై మంగళవారం జోగిపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీఒ అశోక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు, డంపింగ్ యార్డ్, హరితహారం తదితర పనుల్లో నిత్యం పంచాయితీ కార్మికులు శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇలా అనేక రకాల పనులు చేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించడం లేదు. పల్లెలను పట్టనాలను పరిశుభ్రంగా ఉంచే కార్మికులకు ఆరోగ్య బీమా, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలి. ఇప్పటి వరకు కార్మికులకు చెల్లించవలసిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. కార్మికులకు వారు నిర్వహించే పనులకు అవసరమైన సేఫ్టీకి సంబంధించిన వస్తువులు ఇవ్వాలని, గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీ నిలబెట్టుకొనే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. జిపి కార్మికులకు ఐడి కార్డులు ఇచ్చి, రెండవ పిఆర్సి తో పాటు ప్రమాద బీమా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దుర్గేష్, రాములు, దేవేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు ఘన సన్మానం

జగదేవపూర్:అక్టోబర్29(ప్రజాజ్యోతి)
జగదేవపూర్ మండలంలోని అంతాయిగూడ గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాల లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. గత 11సంవత్సరాలు గా పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన రాజనర్సింహ గారికి మరియు గత 4 సంవత్సరాలుగా వివి లుగా పనిచేసి ఇటీవల డీఎస్సీ లో ఎస్ఏ (తెలుగు పండిట్) గా ఉద్యోగం సాధించిన నగేష్ ను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా కాంప్లెక్ హెచ్ఎం చెన్న శ్రీనివాస్ , యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రామచంద్రం , ఉపాధ్యాయులు శివకేశవ, కిరణ్ కుమార్ , మాజీ సర్పంచ్ సత్యం, ఉపసర్పంచ్ గణేష్ , పాఠశాల చైర్మన్ పోచమైన లక్ష్మి నర్సింలు, వివి లు సత్యం , రవి , గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు మ్యడబోయిన మహేందర్, హేమ సురేష్, తిగుల్ల లక్ష్మణ్ , పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు యూనిఫాం అందజేత

జగదేవపూర్:అక్టోబర్29(ప్రజాజ్యోతి)
కుకునూరుపల్లి మండలం చిన్నకిష్టపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం గ్రామానికి చెందిన దాతల సహకారంతో పాఠశాలకు చెందిన మొత్తం విద్యార్థులకు ఉచిత క్రీడా దుస్తులు పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పంపిణి కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్న శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో గ్రామానికి చెందిన దాతలను సంప్రదించగా దాతలు అనుముల మల్లారెడ్డి, దుంబాల మధుసూదన్ రెడ్డి, మద్దూరి సుధాకర్ రెడ్డి, డాక్టర్ సోమి కర్ణకర్, మార్కుక్ వెంకటస్వామి, చిన్నకిష్టాపూర్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, ప్రదానోపాధ్యాయులు చెన్న శ్రీనివాస్, ఉపాధ్యాయులు మొహమ్మద్ మునిరోద్దీన్ గారు మొదలగు దాతల సహృదయంతో క్రీడా దుస్తులు బహుకరించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్న శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన దాతలను సప్రందించగా అడిగిన వెంటనే స్పందించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసి మరియు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎర్రోళ్ల లక్ష్మీ, గ్రామానికి చెందిన దాతలు, యువజన సంఘాల నాయకులు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ నిర్మాణం ప్రారంభించి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు



రామాయంపేట, అక్టోబరు29 (ప్రజాజ్యోతి): రామాయంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గజవాడ నాగరాజు తన 46.వ జన్మదినం సందర్భంగా రామాయంపేట పురపాలక సంఘంలో సఫాయి కార్మికు ర్యాలీగా పనిచేస్తున్న కడు నిరుపేద అయిన కోతి అనితకు 200 చదరపు గాజాల స్థలంలో నూతన గృహము నిర్వహిస్తానని మాట ఇవ్వడం విధాతమే ఈ మేరకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని మంగళవారం రోజున మున్సిపల్ పట్టణంలోని ఒకటవ వార్డులో ఉదయం రామాయంపేట బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గజవాడ నాగరాజు తన చేతుల మీదుగా 200.ల చదరపు గజాల స్థలంలో ముగ్గు పోసి పునాది తీయుట కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గజవాడ నాగరాజు వార్డు కౌన్సిలర్ బొర్ర అనిల్ కుమార్ హౌసింగ్ గుత్తేదారు చిలుక ఎల్లయ్య వార్డు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు పనులు ప్రారంభించిన డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

చేర్యాల ప్రజాజ్యోతి: చేర్యాల మండలంలోని నాగపురి పరిధిలోని గండికుంటలో మంగళవారం సిసి రోడ్లు పనులు ప్రారంభించారు జనగామ డీసీసీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అనంతరం కడవెరుగు గ్రామంలో జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పౌరుషల పిల్లగాడు పాట సూపర్

మర్కూక్ అక్టోబర్ 29(ప్రజాజ్యోతి )




పల్లెటూరి సినీ నటుడు అనిల్ మొగిలి మరియు ప్రముఖ ఫోక్ వీడియో డాన్సర్ జాను లిరి ఉమ్మడిగా నటించిన తాజా ప్రైవేట్ ఫోక్ ఆల్బమ్ పౌరుషాల పిల్లగాడు ప్రోమో పోస్టర్ని మంగళవారం బట్టు అంజి రెడ్డి , చేప్యాల రాజు రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బట్టు అంజిరెడ్డి మాట్లాడుతూ ఆడియో సాంగ్ పూర్తి స్థాయిలో విన్నానని చాలా బ్రహ్మాండంగా ఉందని ఇప్పటికే సింగర్ పాడినటువంటి ఇంస్టాగ్రామ్ దాదాపు 20 లక్షలు దాటాయని పాట భవిష్యత్తులో బ్రహ్మాండంగా హీట్ అవుతుందని ఆశీర్వదించారు.

# జినేక్స్ సీడ్స్ వారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

## -రిజినల్ మేనేజర్ కోటిరెడ్డి



**తొగుట అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):**నారుమడి సిద్ధం చేసుకునే ముందు మేలిమి రకాలతో నారు మడిని చేసుకున్నట్లయితే మంచి దిగుబడుతో పాటు అధిక లాభాలు అర్జించవచ్చని జినేక్స్ సీడ్ రిజినల్ మేనేజర్ కోటిరెడ్డి అన్నారు. మిరుదొడ్డిలో మంగళవారం జీనేక్స్ సీడ్స్ ఇండియా వారి సౌజన్యంతో రీసెర్చ్ వరి రోలెక్స్009 దొడ్డు రకానికి సంబంధించి అవగాహన కల్పించారు. రీసర్చ్ వరి రోలెక్స్009 ని మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన బాలయ్య అతని సొంత వ్యవసాయ భూమిలో 5 ఎకరాలలో రీసెర్చ్ వరి రోలెక్స్ 009 సాగు చేయగా అధిక దిగుబడి రావడంతో జినేక్స్ సీడ్స్ సంస్థ వారి ఆధ్వర్యంలో చుట్టుపక్కల గ్రామాల రైతులతో దాదాపు 200 మంది రైతులతో క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం బాలయ్య రైతుని జినెక్స్ సీడ్స్ సంస్థ వారు సన్మానించారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ జినెక్స్ సీడ్స్ ద్వారా రీసెర్చ్ వారి రోలెక్స్ 009 దొడ్డు రకం వరి సాగు చేయడంతో అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. పంటల్లో వచ్చే పురుగుల గురించిదోమల మచ్చల గురించి తెగుల గురించి రైతులు నష్టపోకుండా సలహాలు సూచనలను తెలియజేశారు. రీసెర్చ్ వరి రోలెక్స్009 రకం ఎకరానికి దాదాపు 35 నుంచి 40 క్వింటాళ్లు వస్తుందని రైతులకు తెలిపారు.జినేక్స్ సీడ్స్ లో వరి, మొక్కజొన్న, పత్తి, వివిధ రకాల విత్తనాలు లభిస్తాయని రైతులకు జినేక్స్ సీడ్స్ కంపెనీ రీజినల్ ఆఫీసర్ వివరించాడు. ఈ కార్యక్రమంలో జీనేక్స్ సీడ్ రీజినల్ మేనేజర్ కోటిరెడ్డి , శ్రీ రామాంజనేయ ఫర్టిలైజర్ యజమాని బాలకిషన్ ఏరియా ఆఫీసర్సు నవీన్, బాల్ రెడ్డి, వివిధ గ్రామాల రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నేరస్తునికి 9 సంవత్సరాల 4 నెలల కఠిన కారాగార జైలు శిక్ష

**జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్**

**రూ.20,000/- వేల రూపాయల జరిమానా విధింపు**



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్29** :కేసు వివరాలు: ఉట్కూరు మండలానికి చెందిన బలమొల్ల బాలరాజ్ తండ్రి నరసింహులు వయసు 20 సంవత్సరాలు అనే వ్యక్తి 25.08.2020 నాడు నేను మా కొడుకు పొలం పనులకు వెళ్ళగా నా భార్య కూలి పనికి పోగా మా కూతురు వయస్సు 16 సం.లు ఇంటి దగ్గర ఉన్న సమయంలో మధ్యాహ్నం 3.30 సమయంలో మేము ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో మా కూతురు లేదు... అటు ఇటు వెతకాకగా ఊరు చివర నుండి తొందర తొందరగా వచ్చి ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగగా, నేను నా కొడుకు బైక్ పై నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు ట్రీట్మెంట్ చేయగా నా కూతురు స్పృహలోకి వచ్చి బాలమోల్ల బాలరాజు నన్ను ప్రేమిస్తున్నానని చెప్పి ఊరు చివర చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి బలవంతం చేశాడు అని అది భరించలేక నేను పురుగుల మందు తగి చావాలనుకున్నని తెలిపినాది అని డాక్టర్ సలహా మేరకు మెరుగైన వైద్యం కొరకు మహబూబ్నగర్ హాస్పిటల్ కి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో చనిపోయిందని ఇతడు సంవత్సరం క్రితం నుండి మా అమ్మాయిని ప్రేమిస్తున్నానని వెంటపడి వేధిస్తుండగా మేము మందలించి మరికల్లో మా సడ్డకుని ఇంట్లో పెట్టి చదివిస్తుండగా లాక్ డౌన్ లో మా ఇంటికి వచ్చినది అని తేది: 26.08.2020 నాడు ఉట్కూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్ఐ ఎమ్.ఎ. రషీద్ కేసు నమోదు చేయగా, అప్పటి సీఐ శంకర్ గారు ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తునిపై కోర్టులో చాటుషీట్ వేయగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు విజయ శ్రీధర్, ఆకుల బాలప్ప, ప్రస్తుత మక్తల్ సీఐ జి. చంద్రశేఖర్, ఉట్కూర్ ఎస్ఐ కృష్ణంరాజు ఆదేశాల మేరకు కోర్టులో సాక్షులను కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏ ఎసై కృష్ణయ్య గౌడ్,సీ డీ ఓ లు కబీర్, అబ్దుల్లా అరవింద్ లు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వాదనలు వినిపించగా ఈరోజు తేది:29.10.2024 నాడు గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎండి రఫీ గారు నిందితునికి 9 సం/ల 04 నెలల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు 20,000/- వేల రూపాయల జరిమానా విధించడం జరిగింది అని ఎస్పీ గారు తెలిపారు.కేసులో నేరస్తునికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... జిల్లా పరిధిలో ఎవరైనా మహిళలను, అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం కట్టిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# లట్టుపల్లిలో ఆశ కార్యకర్తలకు రికార్డుల పంపిణీ

**నాగర్ కర్నూల్ప్రజా జ్యోతి అక్టోబర్ 29:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు క్షేత్రస్థాయిలో ప్రతిరోజు నిర్వహిస్తున్న వివిధ ఆరోగ్య సేవల వివరాలను, ఆశా కార్యకర్త దినచర్య వివరాలు నమోదుచేసే రికార్డులను మంగళవారం గట్టుపల్లి వైద్యాధికారి బి.ఆలోచన ఆధ్వర్యంలో రికార్డును పంపిణీ చేసి రికార్డును నమోదు చేసే విధి విధానాన్ని ఆశా కార్యకర్తలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్. బాలమని, శశికళ, డాక్టర్ తేజస్విని, డాక్టర్ మేఘారెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు ఎండి. సలీం,టి. యాదగిరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం

**జగదేవపూర్:అక్టోబర్29(ప్రజాజ్యోతి)**

ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపికళ అన్నారు. మంగళవారం జగదేవపూర్ మండలం తిగుల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నందిని, సంతోషిమాత బదిలీపై వేరే పాఠశాలకు వెళ్లడంతో వారికి వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా వారిని శాలువాలతో సన్మానించి, మెమోంట్లను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. పాఠశాల అభివృద్ధి కోసం ఎంతో పని చేశారు అని ఇలాంటి ఉపాధ్యాయులు ఉండడం గర్వకారణం అన్నారు. ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని ఏ పాఠశాలలో పనిచేసిన విద్యార్థుల భవిత కోసం పనిచేయాలని సూచించారు. ఉపాధ్యాయులు నందిని సంతోషిమాతలు పిల్లలకు గుర్తుగా స్టీల్ వాటర్ బాటిల్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో 12 ఏళ్లుగా పని చేసినప్పటికీ ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఎంతో సహకరించారని చెప్పారు. ఈ పాఠశాల నుంచి వెళ్లడం కొంత బాధాకరంగా ఉన్నప్పటికీ బదిలీలు మాకు సహజమేనని పేర్కొన్నారు. బదిలీల సందర్భంగా గుర్తుగా పిల్లలకు స్టీల్ వాటర్ బాటిల్ అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్తయ్య, భాస్కర్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి రెండు కోట్ల రూపాయలు ఇస్తానన్న మాట

**సోషల్ మీడియాలో వచ్చినటువంటి వార్తలను కండించిన పండ్ల వ్యాపారి మద్దిలేటి**



**అలంపూర్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 29:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు రాకముందే నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధికి రెండు కోట్ల రూపాయలు పండ్ల వ్యాపారి మద్దిలేటి ఇస్తానన్న మాట సోమవారంరోజునుండి సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం జరిగింది. ఇట్టి విషయాన్ని ప్రజాజ్యోతి రిపోర్టర్ గోపాల్,పండ్ల వ్యాపారి మద్దిలేటి నీ వివరణ కోరగా మద్దిలేటి స్పందిస్తూ ఎర్రవల్లి మండల కేంద్రంలో నేనొక పండ్ల వ్యాపారిని మాత్రమే కానీ నామీద సోషల్ మీడియాలో వచ్చినటువంటి ఆరోపణలను ఖండిస్తున్నానని తెలపడం జరిగింది.కానీ ఒక హెూటల్లో 10మంది దాకా కూర్చొని చాయ్ తాగుతున్న సమయంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు వస్తున్నాయి కదా ఎవరిని పెడితే బాగుంటది అని అందరం మాట్లాడుతున్న సమయంలో కొందరు నువ్వు నిలబడితే ఎంత ఇస్తావు అని నన్ను వాళ్ళు అడుగుతే వాళ్లతో గమ్మత్తుగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే రెండు కోట్ల రూపాయలు ఇస్తానని అన్నటువంటి ఆ మాటను పట్టుకొని సోషల్ మీడియాలో నాకు తెలియకుండా పోస్ట్ పెట్టి నన్ను అనవసరంగా వార్తలలోకి లాగడం జరిగిందని అంత మాత్రం కాకుండా నాకు ఎందుకు ఈ రాజకీయం నేను పండ్ల వ్యాపారం చేసుకొని బ్రతికే వాన్ని.నేను అన్ని కోట్లు ఇవ్వగలనా అది సాధ్యంకాదు కదా అని వ్యాపారి చెప్పడజం జరిగింది.అంతే కానీ ఇలాంటిఅనవసరమైనటువంటివి లేనిపోని అవాస్తవాలను వాస్తవాలుగా పుట్టించి సోషల్ మీడియాలో పెట్టడం జరిగింది అటు విషయాన్ని నేను పూర్తిగా ఖండిస్తున్నాను అని పండ్ల వ్యాపారి తెలపడం జరిగింది.సోషల్ మీడియాలో వచ్చినటువంటి వార్తను ఎవరు నమ్మొద్దని తెలపడం జరిగింది.

# ముసాయిదా ఓటరు జాబితా వెల్లడి

**- నాగర్ కర్నూల్ జిల్లాలో 7,27,023 మంది ఓటర్లు,**
**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



నాగర్ కర్నూల్ అక్టోబర్ 29( ప్రజా జ్యోతి ప్రతినిధి)
స్పెషల్ సమ్మరీ రివిజన్-2025లో భాగంగా నేడు ముసాయిదా ఓటర్ జాబితాను విడుదల చేయడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్ఎస్ఆర్ -2025 లో భాగంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్వహించిన మీదట ముసాయిదా ఓటరు జాబితాను వెలువరించడం జరిగిందని తెలిపారు.మంగళవారం నుంచి జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ జాబితా ముసాయిదా అందుబాటులో ఉంచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 7,27,023 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అందులో 3,63,276 మంది పురుష ఓటర్లు,3,63,733 మంది మహిళా ఓటర్లు, ఇతరు లు 14 మంది ఓటర్లుగా ఉన్నారని తెలిపారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 2,37,390 మంది ఓటర్లు ఉండగా అందులో 1,18,037 మంది పురుష ఓటర్లు,1,19,348 మంది మహిళా ఓటర్లు, ఇతరులు 5 మంది ఓటర్లుగా ఉన్నారని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలో 2,49,035 మంది ఓటర్లు ఉండగా అందులో 1,23,772 మంది పురుష ఓటర్లు,1,25,259 మంది మహిళా ఓటర్లు, ఇతరు లు నలుగురు ఓటర్లుగా ఉన్నారని తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో 2,40,598 మంది ఓటర్లు ఉండగా అందులో 1,21,467 మంది పురుష ఓటర్లు,1,19,126 మంది మహిళా ఓటర్లు, ఇతరు లు 5 మంది ఓటర్లుగా ఉన్నారని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. నవంబర్ 9వ, 10వ తేదీల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.



## ఉపాధ్యాయుల ధ్రువపత్రాల పరిశీలన

**-జిల్లా విద్యాధికారి గోవిందరాజులు**

నాగర్ కర్నూల్-ప్రజా జ్యోతి-అక్టోబర్ 29:
ప్రత్యేక అవసరాల పిల్లలకు బోధించేందుకు జిల్లాలో 1:3 నిష్పత్తి ప్రకారం ఎంపికైన స్పెషల్ ఎడ్యుకేషన్ బి ఈడి కలిగిన 116 టీచర్ల ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ ప్రక్రియను మంగళవారం ప్రారంభించగా 96 మంది ఉపాధ్యాయుల ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి అయిందని,మరో 20 హాజరు కావలసి ఉందని వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుందని గోవిందరాజులు తెలిపారు. వెరిఫికేషన్ అనంతరం జాబితాను రాష్ట్ర విద్యాశాఖకు చేరవేయడం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వులు వచ్చిన వెంటనే నియామక పత్రాలను అందజేయడం జరుగుతుందని గోవిందరాజులు తెలిపారు.

## ఉమామహేశ్వర క్షేత్రానికి భక్తుల రాళాల అందజేత

**- నిత్య అన్నదానానికి 25వేల రూపాయల చెక్కు అందజేసిన డాక్టర్ల దంపతులు**
**- మరో భక్తులు 25000 చెక్ అందజేత**
**- నిత్య అన్నదానానికి భక్తులు సహకరించాలి**
**- చైర్మన్ మాధవరెడ్డి, ఈవో శ్రీనివాసరావు**




నాగర్ కర్నూల్ అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి ప్రతినిధి)
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ సమీపంలో ఉన్నశ్రీశైల ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న ఉమామహేశ్వరం నిత్య అన్నదాన కార్యక్రమానికి భక్తులు విరాళాలు అందజేస్తున్నారని ఆలయ ఈవో శ్రీనివాసరావు చైర్మన్ మాధవరెడ్డి పేర్కొన్నారు . పూర్తి వివరాల మేరకు ఇలా ఉన్నాయి సోమవారం అచ్చంపేట పట్టణ కేంద్రానికి చెందిన ఎం ఎం ఆర్ ఆస్పత్రి డాక్టర్ అర్చన డాక్టర్ రామకృష్ణ దంపతులు ఉమామహేశ్వర క్షేత్రంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదానానికి తమ వంతు సహాయంగా 25వేల రూపాయల చెక్కును అదేవిధంగా హాజీపూర్ బట్టర్ ఫ్లై హెూటల్ యజమానులైన రమేష్ ,గణేష్అన్నదమ్ములుమర్యాదపూర్వకంగా కలిసి చైర్మన్ బీరం మాధవరెడ్డికి నిత్య అన్నదానం నిమిత్తం 25వేల చెక్కులు అందజేశారని పేర్కొన్నారు. దీంతో ఉమామహేశ్వర క్షేత్రంలో నిత్య అన్నదానం కొరకు భక్తుల విరాళా విరాళాల వెల్లువ కొనసాగుతుంది వివరించారు. మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో చైర్మన్ బీరం మాధవరెడ్డి ,ఈవో మాట్లాడుతూ రోజు రోజుకి ఉమామహేశ్వర క్షేత్రాన్ని భక్తుల అధిక సంఖ్యలో రావడం కొనసాగుతుందని.. దీంతో కోరిన కోరికలు తీరడం ద్వారా భక్తులు తమకు తోచిన విధంగా అన్నదానానికి సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధికి భక్తులు సహాయ సహకారాలు అందించాలని వారు భక్తులకు దాతలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా విరాళాలు ఇచ్చిన భక్తులకు ప్రత్యేక దర్శనం అనంతరం శాలువలతో అర్చకులు కమిటీ సభ్యులు ఘనంగా సత్కరిస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆలయ అర్చకులు భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మూడ విస్తరణతో గ్రామపంచాయతీలకు తీవ్ర నష్టం

**- మూడా విస్తరణలో గ్రామపంచాయతీలకు మినహాయింపు ఇవ్వాలి**
**- రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యదర్శి ప్రనిల్ చందర్**




ప్రజా జ్యోతి అక్టోబర్ 29 జడ్చర్ల :-
మహబూబ్ నగర్ అర్బన్ డెవలప్మెంట్ మూడ విస్తరణ పేరుతో గ్రామపంచాయతీల ఆదాయానికి గండి కొట్టడంతో పాటు గ్రామ పంచాయతీల హక్కులను హరిస్తున్నారని వెంటనే మూడా లో నుండి గ్రామపంచాయతీలకు మినహాయింపు ఇవ్వాలని సర్పంచ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రణీల్ చందర్ డిమాండ్ చేశారు. మంగళవారం జడ్చర్ల పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహబూబ్నగర్ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలను గ్రామాలను మహబూబ్ నగర్ అర్బన్ డెవలప్మెంట్ విస్తరణ పేరుతో విలీనం చేసి గ్రామపంచాయతీల హక్కులను వాటి ఆదాయాన్నికి గండి కొడుతున్నారని గ్రామపంచాయతీ నుండి నిధులను మూడాకు చెల్లించి మళ్లీ తమ గ్రామానికి నిధులు ఇవ్వండని అడుక్కునే పరిస్థితి తలెత్తుతుందని అన్నారు గ్రామ పంచాయతీల నుండి అధికంగా నిధులు తీసుకున్న మహబూబ్నగర్ అర్బన్ డెవలప్మెంట్ వారు కేవలం మున్సిపాలిటీలకు మాత్రమే సింహభాగం నిధులు కేటాయించి గ్రామాలకు మాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు గ్రామాల్లో ఏదైనా చిన్న సమస్య వచ్చినా మూడ ఆఫీస్ వద్దకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని గ్రామపంచాయతీలో రెండు మూడు వేళలో అయిపోయే పని మూడాల్లో కలిశాక 40,50 వేల వరకు ఖర్చు అవుతుందని అన్నారు వీటితో పాటుగా గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధికి నోచుకోకపోగా ఎలాంటి హక్కులు లేని పాలకులుగా గ్రామాల సర్పంచులు అధికారులు మిగిలిపోతారని ఇక్కడి ప్రాంత బిడ్డగా ఉన్న ముఖ్యమంత్రి వెంటనే స్పందించి మూడ లో నుండి గ్రామపంచాయతీలకు మినహాయింపు ఇచ్చి గ్రామ పంచాయతీలకు స్వేచ్ఛ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ విషయమై పంచాయతీరాజ్ కమిషనర్ కు పంచాయతీరాజ్ మంత్రికి లేఖ ఇవ్వనున్నామని ప్రణీలు చందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మూడ డైరెక్టర్ మండల పార్టీ టిఆర్ఎస్ అధ్యక్షుడు రఘుపతి రెడ్డి,కోడ్గల్ యాదయ్య,పిట్టల మురళీ, ఆఫీజ్ ఉర్ రెహమాన్,రాం మోహన్,ఇమ్రాన్ ఖాన్, బాలు తదితరులు ఉన్నారు.

## ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

నాగర్ కర్నూల్-ప్రజా జ్యోతి-అక్టోబర్ 29:
ఏఐటియుసి 105వ అభిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లా కేంద్రంలో ఐఎంపిఎల్ మద్యం డిపో కార్మికులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేషం లో ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31న మహారాష్ట్రలో ఆవిర్భవించిందని 1920 నుండి నిత్యం కార్మికుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తూ కార్మికుల హక్కులను సాధించడంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. కార్మికుల చట్టాలకై పోరాడి చట్టాలను అమలు చేయడంలో ముఖ్య భూమిక పోషించిందని సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రత పని గంటల భారాన్ని తగ్గించడంలో ఏఐటియుసి ముందుండి పోరాటం చేసి హక్కులను సాధించించిన ఏఐటియుసికి త్యాగాల చరిత్ర ఉందని,హమాలీ కార్మికుల నుంచి మొదలుకొని సింగరేణి కార్మికుల వరకు పోరాటాలు చేసి యూనియన్లను కార్మికుల హక్కులు సాధించి పెట్టడంలో ఏ ఐ టీ యు సి సంఘానికి ఘనమైన చరిత్ర ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్యం డిపో కార్మికులు జీవన్, కృష్ణ, బాలయ్య,ఉదయ్,వెంకటేష్, ప్రవీణ్, నాగరాజు,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉపాధ్యాయుడు నిరంజన్ ను ఆదర్శంగా తీసుకోవాలి





## -ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ ప్రజాజ్యోతి అక్టోబర్ 29:**
ఉద్యార్థులు ఉపాధ్యాయుడు వంకేశ్వరం నిరంజన్ ను ఆదర్శంగా తీసుకోవాలని, మేధావులు అందరికీ ఆదర్శంగా నిలవాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.కూచుకులల్ల రాజేశ్ రెడ్డి అన్నారు.మంగళవారం దళిత సంఘాల నేత ఉపాధ్యాయుడు వంకేశ్వరం నిరంజన్ పదవి విరమణ సభకు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనేక సంవత్సరాలు ప్రభుత్వ విధానాలతో ప్రజలకు,విద్యార్థులకు ఆప్తుడిగా మారి సేవలు అందించిన నిరంజన్ రాబోయే రోజులలో రాజకీయాలలో కూడా రాణించాలని అనేక సంవత్సరాలుగా సాధారణ వ్యక్తి లా అనిపిస్తున్నప్పటికీ ఎన్నో ప్రజా ఉద్యమాలలో, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కూడా చురుకైన పాత్ర పోషించిన ఆయనను యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న,పాలమూరు యూనివర్సిటీ కళావేదిక చైర్మన్ రాఘవచారి,జిల్లా విద్యాధికారి గోవిందరాజులు,బిఆర్ఎస్ జిల్లా నాయకుడు నాగం శశిధర్ రెడ్డి,బిజెపి జిల్లా నాయకుడు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి,బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు బోనాసి రామచందర్, విశ్రాంత ఉపాధ్యాయుడు అబ్దుల్లా ఖాన్,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల నాయకుడు జెట్టి. ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఓపెన్ స్కూల్ సొసైటీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా విద్యాధికారి గోవిందరాజులు

**నాగర్ కర్నూల్-ప్రజా జ్యోతి-అక్టోబర్ 29:**
పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలను నేరుగా రాసేందుకు ప్రభుత్వం కల్పించిన తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అవకాశాన్ని అర్హత కలిగి ఉన్న బడి బయట ఉండే బాల బాలికలు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా డ్రాఫ్ అవుట్ సంఖ్యను తగ్గించవచ్చని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఓపెన్ ఎస్ఎస్సి మరియు ఇంటర్ ప్రవేశ ప్రచార గోడపత్రికను మంగళవారం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ శివయ్య, నాగర్కర్నూల్ జిల్లా కోఆర్డినేటర్ శివప్రసాద్ సమక్షంలో జిల్లాలోని అన్ని ఏఐ సెంటర్ల కోఆర్డినేటర్లతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు.



# ఉమ్మడి మద్దూరు మండలంలో సుడిగాలి పర్యటన చేసిన కాడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్29:**
నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండలం లోని మంగళవరం కొత్తపల్లి మండలంలో కొడంగల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, కాడా అధికారి వెంకట్ రెడ్డి కొత్తపల్లి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ముఖ్యంగా కొత్తపల్లి మండలంలో ఉన్న 11 గ్రామాల్లో ప్రతి గ్రామంలో ఆయన పర్యటించారు మొదటగా భూనేడు గ్రామంలో ఐదు పాఠశాల అదనపు భవనాలు కావాలని కొత్తపల్లి మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి కోరడంతో క్షాడ అధికారి వెంకట రెడ్డి మంజూరు చేస్తామన్నారు అదేవిధంగా దుప్పటి గట్ లో గతంలో ఆంజనేయ స్వామి టెంపుల్ కి ఎండోమెంట్ కావాలని 10 లక్షలు కాంట్రిబ్యూషన్ అమౌంట్ కట్టగా అది పెండింగ్లో ఉంటే త్వరగా ఆ సమస్య పరిష్కరించాలని ఎండోమెంట్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు అదే విధంగా అంగన్వాడీ బిల్డింగ్ లేక కిరాయి ఉండగా రెండు కొత్త భవనాలు మంజూరు కి చేయిస్తామన్నారు ప్రత్యేకంగా నిడ్జింత గ్రామానికి పాఠశాల భవనాలు పరిశీలించి గ్రామంలో 5 అంగన్వాడి సెంటర్లు ఉండగా ఒక్కటి మోడల్ అంగన్వాడి స్కూలు మంజూరు చేస్తామన్నారు అదేవిధంగా ఒకటి నార్మల్ అంగన్వాడి భవనం ఇస్తామని చెప్పారు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియోజకవర్గం అయినటువంటి కొడంగల్ లో ప్రజల వద్దకే పాలన అంటూ కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ అధికారి వెంకట్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఇంటి దగ్గరికి వచ్చి వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి మండల సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి,రమేష్ రెడ్డి, వెంకట్, చెన్నప్ప,శ్రీనివాస్ రెడ్డి రఘు,విజయ్, శ్రీనివాస్ రెడ్డి, క్రిష్ణయ్య,రాజు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

## -రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 29( ప్రజా జ్యోతి ప్రతినిధి)**
ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు అదనపు కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తూ జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లాలో వచ్చే దాన్యం దిగుబడి, అందుకు తగ్గట్టుగా గోదాం లను సిద్ధం చేసుకోవాలన్నారు. మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ధాన్యం సేకరణ కేంద్రాలు నిర్వహించాలని సూచించారు.నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...... నాగర్ కర్నూలు జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వరి ధాన్యం సేకరణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు, కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతులకు కల్పనకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కి వివరించారు.అనంతరం పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ వరి ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించారుఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, జిల్లా పౌరసరఫరాల అధికారి కే శ్రీనివాస్ డీఎం సివిల్ సప్లై రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసరి సముద్రంలో యువకుడు గల్లంతు



**నాగర్ కర్నూల్-ప్రజా జ్యోతి-అక్టోబర్ 29:**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కేసరి సముద్రం చెరువులో యువకుడు గల్లంతయిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.ప్రమాదవశాత్తు యువకుడు కేసరి సముద్రంలో పడడంతో చుట్టుపక్కల వారు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా రెండు గంటల పాటు వెతికినా యువకుడి ఆనవాళ్లు లభించలేదని, గాలింపు కొనసాగుతుందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు వివరాలు తెలియాల్సి ఉంది.

# ఖాజాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నారాయణపేట జిల్లా, ప్రజాజ్యోతి అక్టోబర్ 29:**
నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్, చెన్నారెడ్డిపల్లి అప్పిరెడ్డిపల్లి,గ్రామాలలో ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రంలు ప్రారంభించారు.రైతులు దళారులను మోసపోకుండా తాము పండించిన ధాన్యాన్ని వరి కొనుగోలు సెంటర్లో ప్రభుత్వ నిర్ణయించిన రూ.2320 రూపాయలు ధరకు అమ్ముకోవచ్చని తెలిపారు.సన్న వడ్ల కు రూ.500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బిములు, కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ జంగంబాబు,ఎంపీడీవో ఎంపీవో ఎపియం నారాయణ సీ సీ గోపాల్,బుకీపర్ లాలప్ప,లాలప్ప,మాజీ సర్పంచ్ వీరారెడ్డి,చంద్రప్ప,మహిళ సంఘము అధ్యక్షురాలు అనిత,గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు



## ధర్మ సమాజ్ పార్టీ మహా సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం

**- రాష్ట్ర నాయకులు తులసి గారి రవీందర్**

**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 29(ప్రజాజ్యోతి):** హైదరాబాదులోని ఆదిభట్లలో నవంబర్ 3న తలపెట్టిన ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళన మొదటి పీనర్ని విజయవంతం చేద్దామని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు తులసి గారి రవీందర్ అన్నారు. మంగళవారం ఆయన రంగారెడ్డిలో కార్యకర్తల మహా సమ్మేళనం డీఎస్పీ ప్లీనరీ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. అగ్రవర్ణ భూస్వామ్య రాజకీయ వ్యవస్థ పై యుద్ధం చేయడానికి ఆత్మగౌరవం, అధికారం కోసం ధర్మసమాజ్ పార్టీని డాక్టర్ విశారదన్ మహరాజ్ స్థాపించడం జరిగిందన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ శ్రామిక ప్రజల రక్తంతో తడిసిన ఈ తెలంగాణ భూమిని ఆ ప్రజలే పరిపాలించాలని అందుకే ధర్మ సమాజ్ పార్టీ రాజకీయ యుద్ధం చేస్తుందన్నారు. వేల సంవత్సరాలుగా అణగారిన వర్గాల ప్రజల్ని ఏ విధంగా వాడుకొని పీడించారో మళ్ళీ భారత రాజ్యాంగం వచ్చాక కూడా అదే దోపిడీ జరుగుతుందని ఆరోపించారు. ఈ అగ్రవర్ణ పాలక వర్గాల దోపిడిని ధ్వంసం చేసి ఈ అగ్రకుల రాజకీయాల పార్టీలపై నిరంతరం పోరాటం చేయాల్సిందేనని అందుకు తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు సిద్ధం కావాలని కోరారు. బీసీ,ఎస్సీ, ఎస్టీ పేదల రాజ్యాన్ని నిర్మించడానికి పార్టీ నిర్మాణం సమీక్ష భవిష్యత్ కార్యాచరణ కోసం ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహాసమ్మేళనాన్ని హైదరాబాదులోని ఆదిభట్ల కె.బి.ఆర్ కాన్షిరాం ప్రాంగణంలో నవంబర్ 3న నిర్వహిస్తున్న మహా సమ్మేళనానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ అమరేందర్ , జిల్లా కో- కన్వీనర్ నాగార్జున, పి.శేఖర్ , జిల్లా నాయకులు భవాని శేఖర్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు గజ్జల భాస్కర్, జోగు శ్రీకాంత్, ప్రదీప్, లింగస్వామి, మహిపాల్, రంజిత్, శ్రావణ్, భరత్, వంశీ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.


## గ్రామస్థాయి వాటర్ మెన్ మిషన్ భగీరథ వారి సహకారంతో మంచినీటి ట్యాంకుల శుభ్రతపై శిక్షణ



**సంగారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి అక్టోబర్ 29** పుల్కల్ మండల్ మిషన్ భగీరథ వారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా తాగునీటి గ్రామ సహాయకులు చూడాలని గ్రామీణ మంచినీటి అధికారి రాష్ట్ర ప్రభుత్వం మంచినీటి గ్రామ సహాయ కులకు శిక్షణ ఇవ్వడం సంతోషకరమ న్నారు. కార్యాల యంలో మంచినీ సహాయకుల జరిగిన శిక్షణా నాలుగు రోజుల శిక్షణ పూర్తి వారికి సర్టిఫికెట్ ఇవ్వడం మాట్లాడుమంచి నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో తాగునీటి పైపులైన్ల లు, నల్లాలు లీకేజీ లేకుండా చూడాలన్నారు. వాటర్ ట్యాంకుల క్లోరినేషన్ శుభ్రతపై, చేతిపంపు ఎలా పరిశుభ్రంగా ఉంచాలి. చేతి పంపు సింగల్ ఫేస్ త్రి ఫేస్ మోటర్ స్టార్టర్ రిపేర్ మరమ్మత్తులు ఎలా చేపట్టాలో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ %తీఓం ఖవ% నాగసాయి ఎంపీ శ్రీకాంత్ ఎంపీతో ఆనందమెరి గ్రామస్తాయి వాటర్మెనల్ పాల్గొన్నారు

# భూసార పరీక్ష ప్రాముఖ్యతపై అవగాహన





## పైలెట్ ప్రాజెక్టుగా కల్హే ర్ ఎన్నిక

**కల్హే ర్ 29 అక్టోబర్ ప్రజా జ్యోతి.**
సంగారెడ్డి జిల్లాలోని కల్హే ర్ మండల కేంద్రంలో సదస్సులో ఏ. డి. ఏ. డి శివప్రసాద్ మాట్లాడుతూ సేంద్రీయ ఎరువులను తక్కువ ఉపయోగించి ఎక్కువ దిగుబడిరైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా రైతు వేదికలో దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా శివప్రసాద్ ఆధ్వర్యంలో రైతులకు భూసార పరీక్ష సర్టిఫికెట్లు ఇచ్చే సందర్భంలో మాట్లాడుతూ పంట అనుకూలతను బట్టి. నీటి అనుకో అనుకూలతను బట్టి తమ పంటలను పండించుకోవాలని. వచ్చే వేసవికాలంలో వేసిన పంట నష్టపోకుండా తగు జాగ్రత్తలు తీసుకొని. సాధ్యమైనంత వరకు సబ్సిడీ పంటలను రైతులు వెతుకోవాలని.రైతులు పంట కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వరి మరియు పత్తి పంటల నాణ్యత ప్రమాణాలు భూసార పరీక్షల ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమాన్ని వీక్షించారు మరియు నాగ్ధర్ కృష్ణా పూర్ మాసన్ పల్లి మహాదేవ్ పల్లి మార్ది గ్రామాలలో సేకరించిన మట్టి నమూనాలను సంగారెడ్డి భూసార పరీక్ష కేంద్రం ద్వారా పరీక్షించి భూసార పరీక్ష పత్రాలను రైతులకు అందజేశారు మట్టి నమూనా పరీక్షల ఆవశ్యకతను రైతులకు డి ఎ ఓ శివ ప్రసాద్ వివరించారు ఈ కార్యక్రమంలో ఏ డి ఏ నూతన్ కుమార్ . ఏ డి ఏ అంబికా సోనీ ఎస్ టి ఎల్. ఏ.వో శ్రీకాంత్ రాహుల్.ఏఈఓలు సంతోష. కృష్ణవేణి.ప్రతిభ. వంశీవర్ధన్ గౌడ్ మరియు రైతు సోదరులు పాల్గొన్నారు

# న్యాయ విద్యార్థులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి






**- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ జి చంద్రయ్య**

**- భాస్కర్ లా కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ కార్యక్రమం**



**చేవెళ్ల అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):**
న్యాయ విద్యార్థులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ జి చంద్రయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల పరిధిలోని భాస్కర్ లా కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్ జి చంద్రయ్య, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా డైరెక్టర్ ఉస్మానియా యూనివర్సిటీ సీనియర్ ప్రొఫెసర్ జిబి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... న్యాయ విద్యార్థులు పుస్తక పఠనం ద్వారా అపరిమిత పరిజ్ఞానాన్ని పొందవచ్చుని అన్నారు. బావి న్యాయవాదులుగా ఎదిగే విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని గ్రామీణ ప్రాంతంలో ఉండే సామాన్యులకు అందించినప్పుడు కలిగే మానసిక ఆనందం మాటలకు అందనిదని అన్నారు. న్యాయవాదులకు నిషిత పరిశీలన అవసరమని అన్నారు. భారతదేశంలో స్వాతంత్ర సమరయోధులుగా మారిన న్యాయవాదుల పాత్ర యొక్క వాస్తవికతను వివరించారు. విద్యార్థులకు చట్టం యొక్క సర్వశక్తి సర్వవ్యాప్తి గురించి వివరించారు. జేబీఈఎస్ గౌరవ కార్యదర్శి జెవి కృష్ణారావు జేబీఈఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సిహెచ్ సంజయ్ భాస్కర్ న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భగవద్ గీత ప్రసంగాలు విద్యార్థులను న్యాయవృత్తిని నిర్మించుకునేలా ప్రేరేపించాయి. జెవి కృష్ణారావు సెక్రెటరీ వ్యవస్థాపక చైర్మన్ జే భాస్కరరావు దృష్టిని జేబీఎస్ అందించిన మౌలిక సదుపాయాల స్థితిని పంచుకున్నారు. జెనెసిస్ ఆఫ్ లా కోర్సులను అందిస్తున్న ప్రముఖులు తమ జ్ఞానాన్ని అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి భాస్కర్ లా కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ విజిలెన్స్ వారోత్సవాల్లో విద్యార్థులకు పోటీలు

**శామీర్ పేట్, అక్టోబర్ 29,(ప్రజాజ్యోతి)**
కెనరా బ్యాంకు విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా ఆన్లైన్ మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శామీర్ పేట కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రతిభ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో క్విజ్ , వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానంలో డి. శృతి, రెండవ స్థానంలో యు.పల్లవి ,తెలుగు మీడియంలో ఎ. విజయలక్ష్మి, ద్వితీయ స్థానంలో జి. మల్లేశ్వరి నిలిచారు.



ప్రతిభ చూపిన విద్యార్థులకు కెనరా బ్యాంక్ విజిలెన్స్ రీజినల్ సౌత్ ఆఫీస్ సీనియర్ మేనేజర్ గోవింద్ కుమార్ జా, శామీర్ పేట కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ పోరిక సాగర్ విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హెడ్మాస్టర్ వేణు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# షి టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం





- విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేలా డిక్షనరీలు పంపిణీ
- సమాజ హితం కోరే కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలి
- సిఐ కృష్ణంరాజు

**యాచారం, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** బాలికల భద్రతే షీ టీం లక్ష్యం అని సిఐ కృష్ణంరాజు అన్నారు. హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మేడిపల్లిలోని జడ్పీ హైస్కూల్లో సిఐ కృష్ణంరాజు ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా ఎల్బీనగర్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, ఇబ్రహీంపట్నం షీ టీమ్ సౌజన్యంతో షీ టీమ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో బడిబయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, టీచర్లు విద్యార్థుల ప్రవర్తన పై దృష్టి సారించాలన్నారు.

అనంతరం సిఐ కృష్ణంరాజు, జీవన్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేలా 100 ఆక్స్ ఫోర్డ్ డిక్షనరీలు కృష్ణంరాజు టీచర్లతో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. పోలీసులతో కలిసి సమాజ హితం కోరే కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టపాసుల దుకాణాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి

- ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి
- జనావాసలకు దూరంగా షాప్ లను ఏర్పాటు చేసుకోవాలి
-జగద్గిరిగుట్ట సి.ఐ కే నరసింహ



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):** దీపావళి పండుగ సందర్భంగా టాపాసుల దుకాణదారులు తప్పకుండా సంబంధిత పోలీసు అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలని .అందుకు గాను సంబంధిత సబ్-డివిజన్ పోలీసు అధికారి కార్యాలయంలో సంప్రదించాలని దుకాణదారులు ఎవరైనా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను ఏర్పాటు చేసినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు 1884 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.టపాసుల దుకాణాదారులు ఈ నిబంధనలను తప్పక పాటించాలన్నారు.టపాకాయల దుకాణాలను నెలకొల్పే వారు తప్పక సంబంధిత పోలీసు అధికారుల అనుమతి పొంది ఉండాలనీటపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన స్థల యజమాని నుండి ఎన్.ఓ.సి సర్టిఫికేట్ పొంది ఉండాలి. షాపుకు-షాపుకు మధ్య వ్యత్యాసం 3 మీటర్లు మరియు రెసిడెన్షియల్/గృహనిర్మాణలకు 50 మీటర్ల దూరంలో ఉండాలనీ.జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపులు ఏర్పాటు చెయ్యరాదు అన్నారు.టపాకాయల దుకాణాలలో ఫైర్ ఆక్సిడెంట్ కు సంబంధించి తక్షణం స్పందించే విధంగా ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ.ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తెలిపారు.




## బెంగాల్, పుణెరి పోరు టై

### 32-32తో ఇరు జట్ల స్కోర్లు సమం ప్రొ కబడ్డీ లీగ్ సీజన్ 11

**ముషీరాబాద్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) :** ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో మరో మ్యాచ్ టైగా ముగిసింది. ఆఖరు కూత వరకు ఉత్కంఠరేపిన బెంగాల్ వారియర్స్, పుణెరి పల్టాన్ పోరు 32-32తో టై అయ్యింది. మాజీ చాంపియన్ల సమరంలో ప్రథమార్థం ఆటలో పుణెరి పల్టాన్ మూడు పాయింట్ల ఆధిక్యం సాధించినా.. ద్వితీయార్థంలో బెంగాల్ వారియర్స్ లెక్క సమం చేసింది. పీకెఎల్ సీజన్ 11లో ఇది మూడో టై కావటం విశేషం. బెంగాల్ వారియర్స్ ఆటగాళ్లలో రెయిడర్ సుశీల్(10 పాయింట్లు) సూపర్ టెన్ ప్రదర్శనతో మెరువగా..నితిన్ కుమార్(6 పాయింట్లు), నితేశ్ కుమార్(4 పాయింట్లు) రాణించారు. పుణెరి పల్టాన్ తరఫున ఆకాశ్ షిండె(8 పాయింట్లు), పంకజ్ మోహిత్(8 పాయింట్లు) ఆకట్టుకున్నారు. ఐదు మ్యాచుల్లో మూడు విజయాలు,ఓ టైతో పాయింట్ల పట్టికలో పుణెరి పల్టాన్ అగ్రస్థానం నిలుపుకోగా.. బెంగాల్ వారియర్స్ నాలుగు మ్యాచుల్లో ఒక్క విజయమే సాధించింది. బెంగాల్ వారియర్స్‌తో మ్యాచ్‌లో పుణెరి పల్టాన్ శుభారంభం చేసింది. తొలి పది నిమిషాల్లో పాయింట్ల కోసం ఇరు జట్ల ఆటగాళ్లు చెమటోడ్చారు. ప్రతి కూతకు పాయింట్లు మారుతుండటంతో ఆధిపత్యం కోసం నువ్వా నేనా అన్నట్టు ఉత్కంఠ నడిచింది. తొలి పది నిమిషాల ఆట అనంతరం బెంగాల్ వారియర్స్ 7-6తో ఓ పాయింట్ ముందంజలో నిలిచింది. కానీ తర్వాతి పది నిమిషాల్లో పుణెరి పల్టాన్ పుంజుకుంది. ప్రథమార్థం ఆట ముగిసే సమయానికి పుణెరి పల్టాన్ మూడు పాయింట్ల ఆధిక్యం సాధించింది. 15-12తో బెంగాల్ వారియర్స్‌పై పైచేయి సాధించింది. విరామం అనంతరం బెంగాల్ వారియర్స్ దూకుడు పెంచింది. రెయిడర్లు సుశీల్ సూపర్ టెన్ షోతో దూకుడు పెంచాడు. దీంతో బెంగాల్ వారియర్స్ వెనుకంజ నుంచి పుంజుకుని ఆధిక్యం కోసం పోటీపడింది. రెయిడింగ్‌లో నితిన్ కుమార్, డిఫెన్స్‌లో నితిన్ మెరవటంతో బెంగాల్ వారియర్స్ రేసులోకి వచ్చింది. 30-31తో ఓ పాయింట్ వెనుకంజలో ఉండగా విశ్వాస్ రెయిడ్ పాయింట్‌తో బెంగాల్ వారియర్స్ స్కోరు సమం చేసింది. ఆ తర్వాత వరుసగా చావోరేవో తేల్చుకోవాల్సిన రెయిడ్లలో ఇరు జట్లు నిరాశపరిచాయి. ఆఖరు రెండు కూతల్లో ఎవరికీ పాయింట్ దక్కలేదు. దీంతో 32-32తో బెంగాల్ వారియర్స్, పుణెరి పల్టాన్ సమవుజ్జీలుగా నిలిచి పాయింట్లను సమానంగా పంచుకున్నాయి.



## కనకమామిడి గ్రామంలో బిజెపి సభ్యత్వం కార్యక్రమం

- బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం
- మండల అధ్యక్షులు మామిడి మధుసూదన్ రెడ్డి

**మొయినాబాద్ అక్టోబరు 29 (ప్రజా జ్యోతి):**

భారతదేశ అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని ప్రతి ఒక్కరూ బీజేపీలో సభ్యత్వం తీసుకొని దేశ భవిష్యత్తు కోసం బాగస్వాములు కావాలని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి మధుసూదన్ రెడ్డి పేర్కోన్నారు. మొయినాబాద్ మండలంలో బీజేపీ సభ్యత్వ నమోదు జోరుగా సాగుతోంది. ఈ సందర్భంగా, మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలోని నిర్వహించిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి పాలోని పార్టీ సభ్యత్వ నమోదును చేయించి మాట్లాడారు. ప్రస్తుత తరుణంలో దేశ భవిష్యత్తుకు పాటుపడేది బీజేపీ అని.. ప్రతి ఒక్కరూ బీజేపీ సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు మండలంలో 15000 సభ్యత్వాలు నమోదైనట్లు చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి సాధారణ వ్యక్తులను కూడా ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా పనిచేస్తున్న విషయాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రపంచం లోనే భారతదేశానికి ప్రత్యేక స్థానం నిలిపిన ఘనత ప్రదాని మోడీకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పాలమాకుల యాదయ్య యాదవ్, నాయకులు మోర నర్సింహ్మారెడ్డి, ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్, లక్ష్మీపతి యాదవ్, శ్రీధర్, వన్నాడ శివకుమార్, రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, భీంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మంగళవారం అయిన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరానని తెలిపారు.

## విద్యుత్ వైర్లచోరీ

**చేవెళ్ల అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):**

నూతనంగా నిర్మిస్తున్న కమర్షియల్ భవనంలో విద్యుత్ వైర్లు చోరీకి గురైన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. చేవెళ్ల మండల కేంద్రంలోని హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి పక్కనే నూతనంగా నిర్మిస్తున్న టటూ కమర్షియల్ భవనంలో ఉన్న వైరింగ్ ను సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీ చేసిన దృశ్యాలను భవన యజమాని సీసీ కెమెరాలు చూసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ర్యాగింగ్ అనేది చట్టరిత్యా నేరం





**- ర్యాగింగ్ అనేది చట్టరిత్యా నేరం, -ర్యాగింగ్ కు పాల్పడి చట్టం ముందు దోషులుగా నిలువొద్దు**

**- చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి మాదకద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీసు శాఖకు సహకరించాలి**

**- ఉత్తమ డాక్టర్లు గా ఎదిగి జిల్లా మెడికల్ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి**

**- మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ఎలాంటి సమాచారం ఉన్న S-Nab 8712656777 కు సమాచారం ఇవ్వండి**

**- ఎస్పీ చెన్నూరి రూపేష్**

**సంగారెడ్డి, అక్టోబర్ 29 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**
సంగారెడ్డి జిల్లా మెడికల్ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్ సెన్సిటైజేషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మెడికల్ విద్యార్ధులను ఉద్దేశించి మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది చట్టరిత్యా నేరం, ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడినట్లైతే శిక్షార్హులు అవుతారన్నారు. కొంత మంది విద్యార్ధులు ర్యాగింగ్ చేస్తూ, ఇతర విద్యార్ధులను ఇబ్బందులకు గురిచేసి, ఆనందిస్తున్నారని, అలాంటి వారి సమాచారాన్ని నిర్భయంగా జిల్లా పోలీస్ షీ-టీం నెంబర్: 8712656772, S-Nab 8712656777 లేదా డైల్ 100 కు పిర్యాదు చేయాలని సూచించారు.మాదక ద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, మాదకద్రవ్యాల ఉనికి లేకుండా చేయడానికి జిల్లాలో ప్రత్యేకంగా నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్ ను ఏర్పాటు చేసి, విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గంజాయి, గుట్కా, సిగరెట్ వంటి ఇతర మత్తు పదార్ధాలకు బానిసలైతే, మత్తులో జీవితాలు చిత్తు అవుతాయన్నారు.విద్యార్ధిని, విద్యార్థులు మొదటగా చదువు పై దృష్టి సారించాలని, అనవసర సరదాలకు పోయి, కష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు. మీ తల్లిదండ్రులు మీ పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, కష్టపడి చదివి భవిష్యత్తులో ఉత్తమ డాక్టర్లుగా ఎదగాలని సూచించారు. ర్యాగింగ్, ఈవ్ టీసింగ్, గంజాయి వంటి ఇతర మాదకద్రవ్యాల జోలికి వెళ్ళి చట్టం ముందు దోషులుగా నిలుబడవద్దన్నారు. విద్యార్థులు నూతన చట్టాల గురించి అవగాహన కలిగి, చట్టాలకు లోబడి ఉండాలని మెడికోలకు సూచించారు. విద్యార్థులు అడిగిన సందేహాలకు వివరణతో కూడిన సమాధానాలు చెబుతూ, మీ అందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.

ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా..సుధామాధురి, సూపరింటెండెంట్ డా..అనిల్ కుమార్,, మెడికల్ కళాశాల ప్రొఫెసర్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆరోగ్య పెన్నిధి - ముఖ్యమంత్రి సహాయ నిధి...

**శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్...**



**కూకట్ పల్లి, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) :**
శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో నివాసం ఉంటున్న పోల మనస్విని తండ్రి శంకర్( 20 ) ఆర్థరైటిస్ తో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆమె తండ్రి శంకర్ కూకట్ పల్లి గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయంలో సంప్రదించగా శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిది కి దరఖాస్తు చేసుకోగా రూ.2లక్షల 50 వేలు రూపాయల మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో ఎల్ఓసి పత్రాలను శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు చేతుల మీదుగా మనస్విని తల్లిదండ్రులు శకుంతల, శంకర్ లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జగదీశ్వర్ గౌడ్ కి, వెంకటేశ్వరావులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# గ్రామస్థాయి వాటర్ మెన్ మిషన్ భగీరథ వారి సహకారంతో మంచినీటి ట్యాంకుల శుభ్రతపై శిక్షణ

**సంగారెడ్డి జిల్లా ప్రజా జ్యోతి అక్టోబర్ 29**
పుల్కల్ మండల్ మిషన్ భగీరథ వారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా తాగునీటి గ్రామ సహాయకులు చూడాలని గ్రామీణ మంచినీటి అధికారి రాష్ట్ర ప్రభుత్వం మంచినీటి గ్రామ సహాయ కులకు శిక్షణ ఇవ్వడం సంతోషకరమ న్నారు. కార్యాల యంలో మంచినీటి సహాయకులకు రేపటి వరకు శిక్షణ ఉంటుందన్నారు. శనివారం. జరిగిన శిక్షణా సద స్సులో డీఈ మాట్లాడుతూ.. మంచి నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో తాగునీటి పైపులైన్ల లు, నల్లాలు లీకేజీ లేకుండా చూడాలన్నారు. వాటర్ ట్యాంకుల క్లోరినేషన్ శుభ్రతపై, చేతిపంపు ఎలా పరిశుభ్రంగా ఉంచాలి. చేతి పంపు సింగల్ ఫేస్ త్రి ఫేస్ మోటర్ స్టార్టర్ రిపేర్ మరమ్మత్తులు ఎలా చేపట్టాలో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రంలో శిక్షకులు, మంచినీటి సహాయ సిబ్బంది. విలేజ్ వాటర్ మెయిన్స్ ఏఈ నాగసాయి ఎంపీ ఓ ఎంపీడీవో ఆనంద మేరీ ఏ ఎంపీ ఓ శ్రీకాంత్ . వివిధ గ్రామాల వాటర్ మెన్లు పాల్గొన్నారు.



# నిర్బంధాలెన్నైనా చలో హైదరాబాద్ చేపడుతాం

**- విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య**

**- వికలాంగుల గర్జనను విజయవంతం చేయాలి**

**యాచారం,, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు విధించిన నవంబర్ 26న చాలా హైదరాబాద్ చేపట్టి తీరుతామని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య అన్నారు. విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్ అధ్యక్షతన వికలాంగుల భవన్లో జిల్లా విహెచ్పిఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. జంగయ్య మాట్లాడుతూ.. పింఛన్ల పెంపుకై, కొత్త పింఛన్ల మంజూరుకై ఆసరా పింఛనుదారులు కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధానికి సిద్ధమయ్యేందుకు మందకృష్ణ మాదిగ కార్యాచరణ రూపొందించారని అన్నారు. కార్యాచరణ మేరకు మాల్లో నవంబర్ 5న ఆసరా పింఛనుదారులతో ఆవేదన సభ, నవంబర్ 10 న వేలాదిమంది ఆసరా పింఛనుదారులతో ఇబ్రహీంపట్నంలో జిల్లా సదస్సు, నవంబర్ 17 నుంచి 23 వరకు కలెక్టరేట్ ముందు రిలే నిరాహార దీక్షలు, నవంబర్ 26న చలో హైదరాబాద్ వికలాంగుల గర్జన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వీటన్నిటిని వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కరంటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు యాచారం జంగయ్య, మద్దెల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# రేప్ కేసు నమోదు

**(ప్రజాజ్యోతి అక్టోబర్29/ తలకొండపల్లి)**
తలకొండపల్లి మండల కేంద్రంలో వృద్ధురాలిపై అత్యాచారం జరిగింది. బాధితురాలు భర్త కొన్ని సంవత్సరాలు క్రితం మరణించినాడు. ఆమెకు ముగ్గురు సంతానం. ఆమె ఒక్కతే ఇంట్లో ఉండేది. ఇంటి పక్కన ఉండే రమేష్ ఆమెపై అగత్యానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన వారం రోజుల క్రితం జరిగింది ఈ రోజు మంగళవారం పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు చేయగా వెలుగులోకి వచ్చింది. ఆమె దరఖాస్తు పై నిందితులపై రేప్ కేసు నమోదు చేయడం జరిగిందని తలకొండపల్లి ఎస్ఐ ఎ శ్రీకాంత్ తెలిపారు.

# జీవితంపై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్య

**కేసు నమోదు : దర్యాప్తు చేస్తున్న ఘట్ కేసర్ పోలీసులు**



**ఘట్కేసర్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) :** జీవితంపై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఘట్కేసర్ ఈడబ్ల్యూఎస్ కాలనీలో నివాసం ఉంటున్న బర్ల శివకుమార్ ముదిరాజ్(36) గత కొంత కాలంగా అనరోగ్యంతో బాధ పడుతున్నాడని, అది తట్టుకోలేక జీవితంపై విరక్తి చెంది మంగళవారం చిన్న చెరువు సమీపంలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంఘటన స్థలానికి వెళ్లిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్రంలో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే భాద్యత ప్రజా ప్రభుత్వానిది...

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...



**బాలానగర్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) :** నగర శివారులోని జన్వాడ ఫామ్ హౌస్ పై మాజీ ఐటీశాఖ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, లింగం యాదవ్, గజ్జి భాస్కర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేటీఆర్ వారి ఎమ్మెల్యేలు జన్వాడ ఫామ్ హౌస్ లో దీపావళి పండుగ జరిగితే రెయిడ్ చేసారని ధర్నా చేశారు. వారేమో గృహ ప్రవేశం అంటున్నారు, ఈ రెండింటిలో ఏది నిజమని వారు ప్రశ్నించారు. ఫ్యామిలీ పార్టీలో క్యాసినో కేసినో కాయిన్స్ ఉండొచ్చా, డ్రగ్స్ వాడొచ్చా అని ప్రశ్నించారు. గతంలో డ్రగ్స్ ఆరోపణ మీద వచ్చినప్పుడు ఈ రాష్ట్రాన్ని, ఈ హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ మాఫియా పట్టి పీడిస్తోందని, డ్రగ్స్ మాఫియాతో కుమ్మకై అప్పుడొక విచారణ కమిటీ వేసి అనేక మంది సినీ తారల్ని, సినిమా హీరోలని బెదిరించి, కమిటీ రిపోర్ట్స్ రాకుండా చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. కుటుంబంతో పార్టీ జరిగి ఉంటే డ్రగ్స్ టెస్ట్ లో పాజిటివ్ ఎందుకు వస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డ్రగ్స్ ను నియంత్రిస్తుంటే కేటిఆర్ అండ్ టీమ్ దారుణాలకు పాల్పడుతుందని ఆరోపించారు. తెలంగాణను డ్రగ్స్ స్టేట్ గా చేసేందుకు బీఆర్ఎస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. ఫామ్ హౌస్ సోదాలో దొరికిన కేటిఆర్ బావమరిదిని, ఇతర వ్యక్తులను విచారణ చేయాలని కోరారు. తాగి దొరికిన కేసులో బుకాయించి మాట్లాడితే తప్పు ఒప్పు అకుంటే పొరపాటని అన్నారు. కేటిఆర్ ఫార్మ్ హౌస్ లో అసాంఘిక కార్యక్రమాలు జరగడం చూసి తెలంగాణ సమాజం సిగ్గుపడుతోందని అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. గతంలో ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్ళినపుడు మీరు రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో ఎమ్మెల్యేలను పార్టీలు మార్పించిన ఘనత మీది కాదా అని అన్నారు.

# విద్యార్థుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం

### ఘనంగా శ్రీనివాస్ సార్ ను సన్మానించిన విద్యార్థులు




**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 29(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, 1993 - 94 ఎస్ ఎస్ ఎస్సి బ్యాచ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బౌరంపేట్ కుత్బుల్లాపూర్ మండలం విద్యార్థుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం మేడ్చల్ కిష్టాపూర్ నందు గల గంగా ఫామ్ హౌస్ లో ఘనంగా జరిగినది 30 సంవత్సరాల తర్వాత విద్యార్థుల అభిమానము పూల వర్షముతో ఆహ్వానించిన తీరుతూ ఉపాధ్యాయుల ఆయుష్షు వందకు ఐదు సంవత్సరాలు పెరిగి 105 సంవత్సరాల కు చేరింది ఏమో అనిపించింది వారి అభిమానం అమోఘం మనము అనుకుంటాము కానీ విద్యార్థుల మనసులో ఎప్పటికీ ఉపాధ్యాయుల స్థానము పదిలమే

# ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే నవంబర్ లో నిర్వహించడం జరుగుతుంది

### - డిజిటలైజేషన్ కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా ఏర్పాటు చేయాలి

### - జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు



**సంగారెడ్డి ,అక్టోబర్ 29 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వేకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం లో ఇంటింటి సర్వే కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత, తహసీల్దార్లు , మునిసిపల్ కమిషనర్లు , మండల పరిషత్ అధికారుల తో వీడియో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే నవంబర్ లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సర్వే కోసం ఎమ్యూనేటర్లు, ఎమ్యూనేటర్ల బ్లాక్, హౌస్ లిస్టింగ్ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలం వారీగా ఎం.పి.డి.ఓ లు,తహసీల్దార్లు ఎమ్యూనేటర్ల ఎంపికను శ్రద్ధతో జరిపి, వారి వివరాలను బ్లాక్ వారీగా అందజేయాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించి,అవసరమైన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్లకు ఆదేశించారు. రెవెన్యూ గ్రామాలు, గ్రామ పంచాయతీలలో విలీనం కావడంలో ఎదురవుతున్న సమస్యల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిటలైజేషన్ కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. సర్వే నిర్వహణ కోసం ఎమ్యూనేటర్లకు సంబంధించిన ప్రత్యేక శిక్షణను ట్రేనర్స్ ఆఫ్ ట్రేనర్స్ ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.సర్వే పనిని వేగంగా మరియు విజయవంతంగా పూర్తి చేయడానికి అత్యుత్తమ ఎమ్యూనేటర్లను ఎంపిక చేయాలని, అవసరమైతే అదనంగా ఎమ్యూనేటర్లు కూడా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.ప్రతి తహసీల్దార్,ఎం.పి.డి.ఓ దగ్గర గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీల నివాస స్థలాల మ్యాప్‌లు, హౌస్ లిస్టింగ్ ఫార్మాట్, 57 ప్రశ్నల ఫార్మాట్, సర్వే పూర్తి అయిన ఇంటిపై అతికించు స్టిక్కర్ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ సర్వే అన్ని ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని, ఎటువంటి తప్పులు లేకుండా, ఎంత త్వరగా సాధ్యమైతే అంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. 2011 జనాభా గణన అనుసారంగా ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేసుకోవాలని, కొత్తగా ఏర్పడిన కాలనీలు ఉంటే బ్లాక్ లను అప్ డేట్ చేసుకోవాలని అన్నారు.150 కుటుంబాలకు ఒకరు చొప్పున ఎన్యుమరేటర్లకు నియమించాలని, పది మంది ఎన్యుమరేటర్లకు ఒకరు చొప్పున సూపర్వైజర్లను సర్వే ప్రక్రియ పర్యవేక్షణ కోసం గుర్తించాలన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు రెమ్యూనరేషన్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క కుటుంబం సైతం మినహాయించబడకుండా ప్రతి ఎన్యుమరేషన్ బ్లాక్ లో ఇంటింటి సర్వే జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మండలం వారీగా ఎంత జనాభా ఉంది, ఎంత మంది ఎన్యూమరేటర్లు, ఎంత మంది సూపర్ వైజర్ లు, మున్సిపల్ పరిధిలో ఎన్ని వార్డులు ఉన్నవి, ప్రస్తుతం వార్డు వారి గా ఎలా చేస్తున్నారని, మున్సిపల్ కమీషనర్ లు, ఏం పి డి ఓ లను పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ లు పి పి టి ద్వారా సర్వే ఏవిధంగా చేయాలన్నది అందరికి అవగాహనా కల్పించారు.

ఈ వీడియో సమావేశంలో స్థానిక అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రయినింగ్ కలెక్టర్ మనోజ్, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, సి పి ఓ బాలసౌరి , ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి, ఎం పి డి ఓ లు, తహసీల్దార్ లు మునిసిపల్ కమీషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# క్యూబాపై అమెరికన్ సామ్రాజ్యవాద నిరంకుశ నిర్బంధాన్ని ఖండిద్దాం...

### సీఐటీయూ సీనియర్ నాయకులు బీఎన్ సుదర్శన్, జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్



**బాలానగర్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ లో పారిశ్రామిక ప్రాంతంలోని నర్సాపూర్ చౌరస్తా లో సీఐటీయూ ఆధ్వర్యంలో క్యూబా దేశానికి సంఘీభావంగా మంగళవారం సీఐటీయు కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ప్ల కార్డ్ లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయు సీనియర్ నాయకులు బీఎన్ సుదర్శన్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ గత 31 సంవత్సరాలుగా జనరల్ అసెంబ్లీ క్యూబాకు వ్యతిరేకంగా అమెరికా విధించిన ఆర్థిక, వాణిజ్య ఆర్థిక దిగ్బందనానికి ముగింపు పలకాలనే తీర్మానాన్ని అత్యధిక మెజార్టీతో ఆమోదించింది. ఈ మేరకు గత 63 సంవత్సరాలుగా దిగ్బంధనం వల్ల క్యూబా ఆర్థికంగా 164.14 బిలియన్ డాలర్లను నష్టపోయిందని తెలిపారు. ద్రవయోల్బణం రీత్యా చూస్తే ఇది మొత్తం 1.499 ట్రిలియన్ డాలర్లు ట్రంపు అధికారంలో ఉన్నప్పుడు అమెరికన్లు క్యూబా కు ప్రయాణించడానికి అడ్డంకులు కల్పిస్తూ అనేక కొత్త కొత్త నిబంధనలు జారీ చేసిందని, అవే ఆంక్షలు, నిబంధనలు అమెరికా అధ్యక్షుడు జోబైడెను పరిపాలనలో కూడా కొనసాగుతున్నాయన్నారు. ఈ నిబంధనల కారణంగా దిగుమతులు తగ్గిపోయాయని, అమెరికా, క్యూబాను తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న దేశంగా పరిగణిస్తున్నందున, ఇది క్యూబా ఆర్థిక బ్యాంకింగ్ లావా దేవీలు, విదేశీ వాణిజ్యం, ఆదాయం వనరులు, ఎనర్జీ మరియు క్రెడిట్ లావా దేవీలకు తీవ్ర అవరోధం మారిందన్నారు. క్యూబా ఆరోగ్య సంరక్షణ, ఆహారం మరియు వ్యవసాయ రంగాలకు వర్తించే విధంగా అమెరికా ఉద్దేశపూర్వకంగా నిషేధాలు మరియు పరిమితులను అమలు చేస్తున్నది. ప్రస్తుతం ఉన్న వ్యవసాయం యంత్రాల నిర్వహణకు అవసరమైన ఇంధనం, నూనెలు మరియు లూబ్రికెట్ల కొరత, ఎరువులు, పురుగు మందుల కొరత టన్నులకొద్దీ ఉత్పత్తులను శితిలికరించే సామర్థ్యం కోల్పోవడం వంటి కారణాలవల్ల ఆహార ఉత్పత్తి తగ్గింది. క్యూబా దేశాన్ని కాపాడుకోవడం కార్మిక వర్గంపై దేశ ప్రజలపై ఉన్నదన్నారు. కరోనా లాంటి విపత్తు కాలంలో అతి చిన్న దేశమైన క్యూబా 52 దేశాలకు వారి దేశాల నుండి వైద్యులు వెళ్లి కరోనాతో పోరాడి ఎంతో మంది కరోనాతో పోరాడుతున్న వారిని కాపాడిన గొప్ప మనసున్న దేశంగా నిలిచిందని, అలాంటి దేశంపై అమెరికా సామ్రాజ్యవాదం నిర్బంధాన్ని ముగింపు పలకాలని ఐక్య రాజ్యసమితిలో తీర్మానం జరిగేలా సంఘీభావంగా ప్రపంచ దేశాలు నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమిత్ కెపాసిటర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ మల్లేష్, లక్ష్మి, సబిత, నాని, వనిత, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతిపక్షాలపై వేధింపులు తగదు...

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతిపక్షాలపై వేధింపులు తగదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫతేనగర్ డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పరిస్థితులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడం మానేసి ప్రతిపక్షాలపై కక్షపూరితంగా వ్యవహరిస్తుండటం సిగ్గుచేటన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గాలికి వదిలేశారని, నిధులు లేక పురపాలికలు దిక్కులు చూస్తున్నాయని, నిత్యం ప్రజలు సమస్యలతో కొట్టుమిట్టాడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్ల కాలంలో బీఎఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే నేటికి కొనసాగుతున్నాయని వాటినే నేటి ప్రభుత్వ పెద్దలు ప్రారంభిస్తున్నారని తెలిపారు. పదినెలల కాలంలో కొత్తగా పనులు మొదలు పెట్టకపోవడంతో హైదరాబాద్ నగరంలోని ప్రజలు సమస్యలతో కొట్టు మిట్టాడాల్సిన పరిస్థితి నెలకొనడం దురదృష్టకరమన్నారు. కూకట్ పల్లి నియోజక వర్గంలోని అన్ని డివిజన్లలో గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన పనులు నిధుల లేమితో నత్తనడకన నడుస్తున్నాయన్నారు. ప్రజల సమస్యలపై నాయకులు కార్యకర్తలు దృష్టిపెట్టి అందుబాటులో ఉండాలని సూచించారు. సమస్యలను పరిష్కరించడం మానేసి పన్నులు పెంచడంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. వీధి దీపాల సమస్యలు మొదలు కొని రోడ్లు, డ్రైనేజ్ , తాగు నీరు, ఆఖరికి వీధి కుక్కల సమస్యల వరకు అన్నీ పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం మరింత కక్షపూరితంగా వ్యవహరించడంతో పాటు అక్రమంగా కేసులు కూడా నమోదు చేసి బీఆర్ ఎస్ పార్టీని మరింత ఇబ్బందులకు గురిచేయ వచ్చని వాటిని ఎదుర్కొనేందుకు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కంచి బిక్షపతి, కె.శరాములు, సుదర్శన్ రెడ్డి , కన్నయ్య , బాలకృష్ణ , శశి , నంద కుమార్ , శంకర్ గౌడ్, అఫ్జాల్, సలావుద్దీన్, గౌస్ భాయ్, కె.రాము , రాజకుమార్, సతీష్ మ,మహేంద్ర, సాగర్ రాంరెడ్డి, భాగ్య, డేవిడ్ సురేందర్, శిల్ప, కృష్ణ కుమారి , బేగం, రహిమ, బాలమని, జ్యోతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతు కుటుంబానికి రెండు లక్షల ప్రమాద బీమా పంపిణీ చెక్కు అందజేత

## హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో కర్మాస్ తండా గ్రామంలో పాడి రైతులకు కాన్ల పంపిణీ



**(ప్రజా జ్యోతి అక్టోబర్29/ తలకొండపల్లి)** హెరిటేజ్ డైరీ సంస్థలో పాలు పోసే రైతులందరికీ 2 లక్షల ఉచిత ప్రమాదం భీమతో పాటు రైతు ఆర్థికంగా ఎదగడానికి హెరిటేజ్ డైరీ ద్వారా లోన్స్ అందిస్తామని హెరిటేజ్ డైరీ జోనల్ హెడ్ సత్యనారాయణ హైదరాబాద్ రీజియన్ హెడ్ నరసింగరావు తెలిపారు హెరిటేజ్ డైరీ మిడ్జిల్,వయా తలకొండపల్లి మండల పరిధిలోని కర్మాస్ తండాలో సోమవారం ఏరియా మేనేజర్ వెంకటేష్ పాడే రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు కర్మాస్ తండాలో హెరిటేజ్ డైరీ లో పాలు పోసే రైతు గత రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన సాబావత్ కృష్ణ కుటుంబానికి రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు అదేవిధంగా హెరిటేజ్ డైరీ లో పాలు పోసే రైతులందరికీ స్టీలు పాల క్యాన్లు పంపిణీ అందజేశారు అలాగే హెరిటేజ్ డైరీ లో పాలు పోసే రైతులందరికీ హెరిటేజ్ డైరీ ఎప్పుడు అండగా ఉంటుందని జోనల్ హెడ్ సత్యనారాయణ అన్నారు వారితో పాటు ఈ కార్యక్రమంలో మిడ్జిల్ ప్లాట్ మేనేజర్ స్వామి గౌడ్, సూపర్వైజర్ కార్తీక్, డాక్టర్ ప్రభాకర్, పాలబుత్తు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు








# విద్యార్థులు విద్యలోనే కాకుండా అన్ని రంగాలలో ముందు ఉండాలి...

## విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించిన నారాయణ పాఠశాలల యాజమాన్యం.

**కూకట్ పల్లి, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి) :** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కూకట్‌పల్లి జోన్ నారాయణ పాఠశాలల యాజమాన్యం ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కే.పీ, లింగంపల్లి, బీరంగూడ, కె.పి, మదీనగూడ, ఎన్.పీ.ఎస్, ఈ.వి.ఎన్ శాఖలు పాల్గొన్నాయి. ఆట పోటీలలో విద్యార్థులు పోటీపడి వివిధ రకాల ఆట పోటీలలో వారి నైపుణ్యాన్ని ప్రదర్శించి బహుమతులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నారాయణ విద్యాసంస్థల కూకట్‌పల్లి జోన్ ఏ.జీ.ఎం వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండేలా తమ పాఠశాలలు తీర్చిదిద్దుతాయని, భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని దానికి తగిన విధంగానే కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డీ.జీ.ఎం గోపాల్ రెడ్డి, ఆర్.ఐ లు, ప్రిన్సిపల్స్, వైస్ ప్రిన్సిపల్స్ ఏ.వో లు, పి.ఈ.టి లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ హఠాన్మరణం



**చేవెళ్ల అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):** ఆటో డ్రైవర్ హఠాన్మరణం చెందిన ఘటన చేవెళ్ల మండలం దామరగిద్ద గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం దామరగిద్ద గ్రామానికి చెందిన దొడ్డి అనంతయ్య(44) చేవెళ్ళ కు ఆటో నడుపుకుంటూ, చిన్న చితక వ్యవసాయం చేస్తూ జీవనం గడిపే వారు. రోజు మాదిరిగా మంగళవారం ఆటో తీసుకొని చేవెళ్లకు వెళ్ళాడు. చేవెళ్లలో ఆటో స్థాండ్ లో ఆటో నిలిపి అందరితో సరదాగా ఉన్న వ్యక్తి హఠాత్తుగా ఛాతిలో నొప్పి వస్తుందని దెగ్గరలోని ఓ హాస్పిటల్ వెళ్ళాడు. హార్ట్ ఎటాక్ రావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. దీనితో గ్రామంలో మొత్తం విషాదచయాలు అలుముకున్నాయి. మృతుడు అనంతయ్య (44)కు భార్యకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రభుత్వ అధికారులు అయన కుటుంబనికి ఏదైనా ఆర్థిక సహాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు.



# నూతనంగావచ్చిన ఎమ్మార్వోకు శాలువాతో సన్మానం

(ప్రజాజ్యోతి అక్టోబర్29/ తలకొండపల్లి)
తలకొండపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయంలో తలకొండపల్లి మండల పరిధి రేషన్ డీలర్స్ మంగళవారం ఎమ్మార్వో కు మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్చం అందిస్తూ శాలతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో డేవిడ్, జగదీశ్వర్ గుప్త,విటల్, మోహన్ గుప్తా,డీలర్స్ తదితరులు పాల్గొన్నారు

# నిషేధిత జాబితా నుంచి ప్రభుత్వ భూముల తొలగింపు సరికాదు: హైకోర్టు

హైదరాబాద్,
రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గుట్టలబేగంపేటలోని సర్వే నంబర్ 63లో ప్రభుత్వానికి చెందిన 78 ఎకరాల్లో 52 ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ గతంలో ఆ జిల్లా కలెక్టర్ అమో య్ కుమార్ జారీచేసిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది. కలెక్టర్ ఉత్తర్వులు సరికాదని, ఆ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించడం ద్వారా రిజిస్ట్రేషన్‌కు వీలుకల్పించడం చెల్లదని జస్టిస్ కే లక్ష్మణ్ మంగళవారం వెలువరించిన తీర్పులో స్పష్టం చేశారు.

## జస్టిస్ లక్ష్మణరావుకు హైకోర్టు నివాళి

అలహాబాద్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అంబటి లక్ష్మణరావుకు తెలంగాణ హైకోర్టు ఘనంగా నివాళులర్పించింది. ఈనెల 17న హైదరాబాద్‌లో మృతి చెందిన విషయం తెలిసిందే.

# టపాసుల దుకాణాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి

- ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి
- జనావాసలకు దూరంగా షాప్ లను ఏర్పాటు చేసుకోవాలి
- చేవెళ్ల ఏసిపి కిషన్




చేవెళ్ల అక్టోబర్ 29(ప్రజా జ్యోతి):
దీపావళి పండుగ సందర్భంగా టాపాసుల దుకాణదారులు తప్పకుండా సంబంధిత పోలీసు అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలని చేవెళ్ల ఏసిపి కిషన్ అన్నారు.అందుకు గాను సంబంధిత సబ్-డివిజన్ పోలీసు అధికారి కార్యాలయంలో సంప్రదించాలనిదుకాణదారులు ఎవరైనా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను ఏర్పాటు చేసినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు 1884 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.టపాసుల దుకాణాదారులు ఈ నిబంధనలను తప్పక పాటించాలన్నారు. టపాకాయల దుకాణాలను నెలకొల్పే వారు తప్పక సంబంధిత పోలీసు అధికారుల అనుమతి పొంది ఉండాలనీటపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన స్థల యజమాని నుండి ఎన్.ఓ.సి సర్టిఫికేట్ పొంది ఉండాలి. షాపుకు-షాపుకు మధ్య వ్యత్యాసం 3 మీటర్లు మరియు రెసిడెన్షియల్/గృహనిర్మాణలకు 50 మీటర్ల దూరంలో ఉండాలనీ.జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపులు ఏర్పాటు చెయ్యరాదు అన్నారు .టపాకాయల దుకాణాలలో ఫైర్ ఆక్సిడెంట్ కు సంబంధించి తక్షణం స్పందించే విధంగా ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ.ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసిపి తెలిపారు.

# యెన్కెపల్లి 50 మంది కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కాలే యాదయ్యకు వినతి

- సమస్యను సీఎం. రేవంత్ రెడ్డి. రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకువెళ్తా
- గ్రామస్థులు ఆందోళన చెందవద్దు
- అధికారులు వస్తే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య గ్రామస్తులకు హామీ ఇచ్చారు




మొయినాబాద్ అక్టోబరు 29 (ప్రజా జ్యోతి):
యెన్కెపల్లి గ్రామంలో నెలకొన్న భూమి సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చేవెళ్ల శాసన సభ్యుడు కాలే యాదయ్య యెన్కెపల్లి గ్రామస్థులకు హామీనిచ్చారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో యెన్కెపల్లి గ్రామానికి చెందిన దాదాపు 50 మంది కుటుంబాలకు చెందిన రైతులు చేవెళ్ల శాసన సభ్యుడు కాలే యాదయ్యను కలిసిన తమ సమస్యను వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ గత 70 సంవత్సరాల నుంచి గ్రామంలోని సర్వే నంబర్ 180 లోని 100 ఎకరాల్లో వ్యవసాయం చేసుకునేందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తమకు కుటుంబానికి చొప్పున రెండు ఎకరాలను కేటాయించిందని అప్పటి నుంచి సదరు స్థలంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని... తీరా నేటి ప్రభుత్వం సదరు 180 సర్వే నంబర్లోని 100 ఎకరాలను గోశాలకు నియమించినట్లు తెలిసింది. సదరు గోశాల సిబ్బంది తమ భూమిని ఖాళీ చేయాలని భూమిని చదును చేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా చేవెళ్ల శాసన సభ్యుడు కాలే యాదయ్య మాట్లాడుతూ గ్రామస్థులు ఎటువంటి ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ విషయంలో ఆ భూమిలోకి ఎవరైనా వస్తే తనకు సమాచారం ఇవ్వాలని కూడా చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. అక్కడే మొయినాబాద్ ఎమ్మార్వో గౌతమ్ కుమార్ యెన్కెపల్లిలోని సర్వే నంబర్ 180లోకి రెవెన్యూ సిబ్బంది ఎవరూ కూడా వెళ్లవద్దని సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు షాబాద్ దర్శన్, మహేందర్ ముదిరాజ్, మందడి చంద్రారెడ్డి, కేబుల్ రాజు, డప్పు రమేష్.చాకలి శ్రీనివాస్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమ్మరి రాము, ముదిగొండ ఈశ్వర్.నడికుడ రమేష్, న్యాలాటి చిట్టి బాబు.సురేష్, న్యాలాటి నర్సింహ్మా, ఈదులకంటి మల్లేష్ ముదిరాజ్. కుమ్మరి కృష్ణ. డప్పు రాజు. మంగలి వెంకటేష్. కామారెడ్డి సురేష్. గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

